మనం
ఖమ్మం-కొత్తగూడెం
ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు : 16



గుట్కా ప్యాకెట్లను నిషేధించినా గుట్టు చప్పడు కాకుండా అమ్ముతూ అలాగే కల్తీ చేసిన నిత్యవసర సరకులను దిగుమతి చేసుకొని వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. వీరి ఆగడాలను ఆపాల్సిన అధికారులు నిద్రపోతున్నారు. ఏది కల్తీ ఏది అసలో తెలియక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కల్తీకి, గుట్కా దందాకు అధికారులు అడ్డుకట్ట ఎప్పుడు వేస్తారో వేచి చూడాలి మరి.

రూట్ మారిన
గుట్కా దందా!

- నిత్యవసరాలల్లో కల్తీ సరకులు
- ఆంధ్రా నుంచి దిగిమతి అవుతున్న నకిలీ సరకులు
- జీఎస్టీకి ఎగనామం
- జెట్ కాయిల్ బాక్స్‌ల్లో రహస్యంగా గుట్కా విక్రయాలు
- పాసింజర్ ఆటోలో నకిలీ మంచినూనె, కారం, బెల్లం, గుట్కా ప్యాకెట్స్ రవాణా ?

- వివరాలు 2వ పేజీలో




సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల

ప్రపంచానికే ఆదర్శం
మిషన్ భగీరథ

- ముమ్మరంగా పనులు పూర్తి చేయాలి
- త్వరలోనే జిల్లాలోని 7 నియోజక వర్గాలకు నీటి సరఫరా
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పనులు ఆలస్యంతో సీరియస్

మణుగూరు, జనవరి 06, మనం న్యూస్ :

భారతదేశంలోనే మిషన్‌భగీరధ ఓ అద్భుతమని ప్రపంచానికే ఆదర్శమని, తెలంగాణ లోని ప్రతి ఆడబిడ్డకు త్రాగునీరు అందించడంలో కష్టం కలగరాదనే బృహత్తర సంకల్పంతో కోట్ల రూపాయలతో మిషన్‌భగీరధను చేపట్టడం జరిగిందని,రాష్ట్ర రోడ్లు, భవనాల , మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అశ్వాపురం మండలం పాములపల్లి రథం గుట్టపై42 వేల– మిగతా 2లో

బదలీలతో సరేనా !

- ఒకే కార్యాలయం నుంచి ముగ్గురుపై బదలీ వేటు !
- అవినీతి ఆరోపణలే కారణమా ?

- వివరాలు మధ్య పేజీలో

మిషన్ భగీరథ పనులతో
రోడ్లు అధ్వానం!
మరమ్మతులు మరచిన అధికారులు




పైపులైన్‌లో నీళ్లు నిలిచిన దృశ్యం

- దెబ్బతిన్న అంతర్గత పైపులైన్లు..
- నీటి సరఫరాకి అంతరాయం
- సాధారణ ప్రజలకు ఒక చట్టం, కాంట్రాక్టర్లకు ఒక చట్టం !
- ఇబ్బందులకు గురవుతున్న స్థానిక ప్రజలు

- వివరాలు 2వ పేజీలో

బాధ్యత బరువెక్కింది..
బంధం రోడెక్కింది

- ఆస్తి తగాదాలే కారణమా....?
- ఇంటికి రావద్దంటున్న కొడుకు, కోడలు
- వృద్ధాప్యంలో భారంగా మారిన తల్లితండ్రులు
- న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన వృద్ధులు

- వివరాలు మెయిన్‌లో


పోలీస్ స్టేషన్‌లో తల్లితండ్రులు

మిషన్ భగీరథ పనులతో రోడ్లు అధ్వానం !

జూలూరుపాడు, జనవరి 6: మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం రహదార్లు అభివృద్ధి కోసం కోట్లరూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తుంటే, మండలంలో మిషన్ భగీరథ పనుల వల్ల సక్రమంగా ఉన్న రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. సామాన్య రైతులు ఫుల్‌వీల్ ట్రాక్టర్లతో రోడ్లపైకి వస్తే కేసులు పెడతామన్న అధికారులు, మిషన్ భగీరథ కాంట్రాక్టర్లకు మాత్రం ఆ చట్టం వర్తించదా అని ముక్కున వేలేసుకుంటున్నారు. మిషన్ భగీరథ పనులకు భారీ ఎర్త్ మూవర్స్‌తో రోడ్లపై తిరుగుతూ పనులు నిర్వహిస్తున్న కారణంగా రోడ్లు చింద్రవొతున్న రోడ్లు,భవనాల శాఖాధికారులకు మాత్రం కనుబడుటలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు సంబంధిత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రోడ్లపై గుంత పడితే వేటు తప్పదని హెచ్చరించినా తమరుని....కాదులే అన్నట్లు అధికారులు వ్యవరిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు చూసి గ్రామ ప్రజలు, ఆర్అండ్‌బీ అధికారులకు, భగీరథ కాంట్రాక్టర్లకు లోపాయకారి ఒప్పందం జరిగివుంటుందని అంటున్నారు. అంతే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా పైపులైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, దగ్గరుండి పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం కరువయ్యారని ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ నిర్మాణాల మూలంగా 'జూలూరుపాడు మండల కేంద్రంలో 'ఇంతకు ముందు నడిచే అంతర్గత పైపులైన్లు నిర్మాణ వ్యవస్థ దెబ్బతిని నాలుగు రోజుల నుంచి నీటి సరఫరాకి అంతరాయం ఏర్పడి ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. అసలే జూలూరుపాడు మండల కేంద్రంలో చిన్నచిన్న పైపులైన్ల మరమ్మత్తులకు గురైతే గ్రామ ప్రజలు పలు మార్లు విన్నవించుకున్నా గ్రామ పంచాయతీ తొందరగా స్పందించరనే భావన ఉన్నది. మిషన్ భగీరథ పనులతో దెబ్బతిన్న పైపులైన్ల నిర్మాణానికి మరమ్మత్తులు చేయడానికి ఎంతకాలం పడుతుందని గ్రామస్తులు దిగులు చెందుతున్నారు.ఈ గ్రామంలో ఏవీధిలోనైనా పైపులైను మరమ్మత్తుకు గురైతే ప్రజలు సర్పంచ్ దగ్గరికి వెళ్లి సమస్య చెపితే...అప్పుడు సర్పంచ్ పంప్ ఆపరేటర్‌కు చెపుతాను అంటారు. రెండు మూడు రోజులు గడిచిన ఆసమస్య పరిష్కారం కాదు. పంప్ ఆపరేటర్‌ను అడిగితే సర్పంచ్‌కి, ఉప సర్పంచ్‌కి తెలియజేయమంటారు.ఈ విధంగా ఇప్పటికి రెండు మూడు నెలలు గడిచింది అయిన సమస్య పరిష్కారం కాలేదు. లేకపోతే వీరికి ఈ ఏరియాపై చిన్నచూపా..అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదేక్కడో కాదు జూలూరుపాడు మండల కేంద్రంలోని కోయకాలని ఏరియాలో ఒక వీధికి మూడు నెలల నుంచి నీటి సరఫరా సక్రమంగా జరుగటలేదు. ఈ సందర్భంలో మిషన్ భగీరథ పనుల మూలంగా దెబ్బతిన్న పైపులను ఎన్ని రోజులకు మరమ్మత్తులు చేస్తారో.... అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఇటువంటి నిర్మాణాలు చేపట్టేటప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు..

ప్రపంచానికే ఆదర్శం మిషన్ భగీరథ

మొదటి పేజీ తరువాయి..



పనులను పరిశీలిస్తున్న తుమ్మల, ప్రశాంత్ రెడ్డి

కోట్లతో నిర్మిస్తున్న మిషన్‌భగీరథ త్రాగునీటి సరఫరా పథకం పనులను శనివారం మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసిఆయన పర్యావేక్షించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన మిషన్‌హగీరథ వంటి పథకం దేశంలోనే కాకప్రపంచంలోనే ఎక్కడా లేదని స్వాత్రు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అత్యంత ఇష్టమైన పథకం అన్నారు. మహాయజ్ఞంలా తలపెట్టిన ఈ పథకం రానున్న రోజుల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే కనీసం ఊహకు అందని ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని మంచినీళ్లు ఇవ్వక పోతే ఓట్లు అడగనన్న మహనీయుడు కేసీఆర్ అని కీర్తించారు. స్వయంగా ముఖ్యమంత్రి పనులు పర్యావేక్షించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని పథక నిర్మాణానికి ఎప్పటికప్పుడు నిధులను మంజూరుచేస్తు , అటవిశాఖ అనుమతులను సైతం సాధిస్తు నిరంతరం కృషిచేస్తున్నామన్నారు.ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు పనులను ముమ్మరం చేయాలన్నారు. డిసెంబర్ కల్లా పూర్తి చేయవలసిన పనులు ఆలస్యమైనందుకు అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. జనవరి 25 కల్లా ట్రైలరన్ పూర్తి చేయాలని ప్రభుత్వ మర్యదను కాపాడేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు పనులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. చివరి దశలో ఉన్న భగీరథ పనులను ఎలాంటి ఆటంకాలు కలుగకుండాఅధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 7 నియోజక వర్గాలకు త్వరలోనే నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, పీయంఓ స్మిత సబర్వాల్, పినపాక నియోజక వర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, సబ్ కలెక్టర్ పమేల సత్పతి, ఖమ్మం జేసీ వినయ్‌మోహన్, సీఈ విజయపాల్ రెడ్డి, ఎస్ఈ కె.శ్రీనివాస్, బూర్గంపాడ్ మార్కెట్ కమిటి చైర్మన్ సూరపాక విజయనిర్మల, అశ్వాపురం జెడ్పీటీసీ తోకల లత, ఎల్అండ్‌టీ, మెగా, కోయా, ఎన్‌సీసీ కంపెనీల కాంట్రాక్టర్లు , టీఆర్ఎస్ నాయకులు, అటవి, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జగదభి రాముడు జానకీల నిత్య కల్యాణం





భద్రాచలం నిత్యకల్యాణం చేస్తున్న దృశ్యం ,నిత్యకల్యాణం తిలకిస్తున్న భక్తులు

భద్రాచలం, జనవరి 6, మనం న్యూస్: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో అంగరంగ వైభవంగా జగదభి రాముడు జానకీల నిత్యకళ్యాణాన్ని నిర్వహించారు. భద్రాచలం రాముల వారి ఆలయంలోని బేడా మండపంలో శనివారం కన్నుల పండుగగా నిత్యకళ్యాణాన్ని అర్చకులు నిర్వహించారు. ఉత్సవమూర్తులను బేడా మండపానికి మేళతాళాలతో తీసుకువచ్చి కళ్యాణం జరిపించారు. నిత్యకళ్యాణంలో భాగంగా సహస్రనామార్చన జరిపించి, క్షేత్రమాహత్యాన్ని భక్తులకు తెలియజేసారు. అనంతరం విశ్వక్సేనారాధన,పుణ్యావహనము జరిపించి ప్రవర పఠించారు. అమ్మవారికి యోక్త్రధారణ, కంఖణధారణ, స్వామివారికి యజ్ఞోపవీతధారణ అత్యంత రమణీయంగా జరిపించారు. కన్యాదానం జరిపించి మహాసంకల్పం, మంగళాష్టకములు పఠించారు. మేళతాళాలతో భక్తులు తన్మయత్వంతో ఓలలాడుచుండగా జీలకర్రబెల్లంపెట్టి మాంగళ్యధారణ క్రతువు అత్యంత వైభవోపేతంగా జరిపించారు. తదనంతరం అక్షతారోహణ, బ్రహ్మబంధం, మంగళహారతి, మహదాశిర్వచనం జరిపించి కళ్యాణక్రతువు ముగించారు. నిత్యకళ్యాణంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూట్ మారిన గుట్కా దందా!

దమ్మపేట జనవరి 6, మనం న్యూస్ : సంక్రాంతి సంబరాల్లో ప్రజలు మమేకం ఐతే, వ్యాపారులు తమ వ్యాపార కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారు. అంతా సవ్యంగా జరిగితే దేనిగురించి కూడా చర్చలు అవసరం లేదు. కానీ ప్రతి వారికి అవసరమైన సంక్రాంతి నిత్యవసరాలల్లో కొన్ని కల్తీ సరుకులు ఆంధ్రా ప్రాంతం నుండి ప్రతి రోజు స్థానిక కిరాణా లకు తరలివస్తున్నాయని సమాచారం. సహజంగా ఇక్కడి కిరాణా వ్యాపారులు ప్రక్కనే ఉన్న ఆంధ్రా కు చెందిన చింతలపూడి నుండి మంచినూనె, శనగనూనె, కాటన్ ఆయిల్, వంటి వంటనూనెలను గత కొంత కాలం నుండి దిగుమతి చేసుకుంటున్నారు. దీని వలన ఇబ్బంది లేదు. కానీ కొంత మంది అక్రమార్కులు ఈ అవకాశాన్ని ప్రక్కదారి పట్టిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇటీవల కాలంలో ఖమ్మం లో ఓ పెద్ద నకిలీకారం కుంభకోణం బయట పడటం చూశాం. అదే మాదిరిగా జంతువుల కళేబరాలనుండి వంటనూనెలు తీసి కల్తీకి పాల్పడుతున్నారనే వార్తలు చూశాం. ఇదే తరహాలో ప్రతి రోజు ఆంధ్రా ప్రాంతం లోని ఓ మారుమూల గ్రామంలో బెల్లం తయారీ కేంద్రాలు దమ్మపేటకు అతి చేరువలోనే ఉన్నాయి. ఇక్కడి నుండి నేరుగా తక్కువ రకం బెల్లాన్ని తీసుకువచ్చి కిరాణా వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరొకటి ఏమంటే ఆంధ్రా లోని కొంతమంది ఏజెంట్లు వద్ద నుండి ప్రభుత్వానికి ఎటువంటి జియస్టీ బిల్లులు చెల్లించ కుండా నకిలీ కారం ప్యాకెట్లు, వంటనూనె డబ్బాలు, బెల్లం, నల్ల బెల్లం లను గత 10 సంవత్సరాలు గా ప్యాసింజర్ ఆటోలోనే తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా తరలి వచ్చే ఆటోకి ఎటువంటి వే బిల్లులు ఉండటం లేదని, సరుకులకు సంబందించి జియస్టీ బిల్లులు గానీ, లేదా ఇన్వాయిస్ బిల్లులు గానీ ఉండటం లేదని కొందరు గ్రామస్తులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. కిరాణం సరుకులతో పాటుగా ఆటోలో సీటు క్రింది భాగంలో గుట్కా ప్యాకెట్లు కూడా తరలి వస్తున్నట్లు సమాచారం. ఇదంతా రాత్రి వేళల్లో ఎవరికి కనిపించకుండా , ఓ మారు మూల పల్లె ప్రాంతాలలో జరుగుతుందనుకుంటే పొరబడ్డట్లే... అంతా పట్ట పగలు అందరూ చూస్తుండగానే అధికారుల కార్యాలయాల ముందు నుండే ప్యాసింజర్ ఆటోలో నిత్యం సరుకులు దిగుమతి జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటి కైనా సంబందిత నిఘా శాఖ వారు నిఘా పెంచి అప్రమత్తం ఐతే ప్రజలను నకిలీ సరుకుల బెడద నుండి కాపాడిన వారవుతారని గ్రామస్తులు కోరుతున్నారు.

జెట్ కాయిల్ బాక్స్‌ల్లో గుట్కా విక్రయాలు..

ఈ విధంగా ఆటోలో వచ్చిన గుట్కా ప్యాకెట్లను అతి రహస్యంగా దమ్మపేట, మందలపల్లి, అచ్యుతాపురం, మల్కారం, పట్వారిగూడెం గ్రామాలకు ద్విచక్ర వాహనాలపై దర్జాగా తరలి పోతుంటాయి. వీటిని పాన్ షాపులలోను, ఫ్యాన్సీ షాపుల లోను, కొన్ని చోట్ల కిరాణా దుకాణాలల్లో నిల్వ ఉంచి కొద్దిగా కొద్దిగా తీసుకొని రిటైల్ అమ్మకాలు కొనసాగిస్తున్నారని సమాచారం. అసలు ధర 5రూ.లు ఉంటే వాటిని 15రూ.ల నుండి, 20 రూల వరకు విక్రయిస్తూ వినియోగదారులనుండి డబ్బులు గుంజుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా నెలకు ఒక్కొక్కరు 30 వేల నుండి 40 వేల రూపాయల సరుకులను అక్రమ పద్దతిలో విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. అశ్వారావుపేట మండలంలో కూడా ఇదే తంతు జరుగుతున్నట్లు సమాచారం. పాన్ షాపుల లో, ఫ్యాన్సీ, కిరాణా దుకాణాల్లో గుట్కా ప్యాకెట్లు అడిగే వినియోగదారునికి ఓ కోడ్ భాషను ఉపయోగిస్తారని కొందరి సమాచారం. ఆ బార్ కోడ్ వినగానే దుకాణ దారుడు అర్థం చేసుకొని జెట్ కాయిల్స్ బాక్సుల్లో లేదా వేరే సోప్ బాక్స్‌లలో అందిస్తాడని సమాచారం. గుట్కా వ్యాపారం ఇంత గుట్టుగా సాగుతోంది. దీనిని అధుపుచేయాల్సిన అదికారులు చిత్తశుద్దితో పని చేస్తే అక్రమార్కుల ను పట్టుకొని విక్రయాలు అరికట్ట వచ్చునని గ్రామస్తులు కోరుతున్నారు.

సంక్షేమపథకాల రద్దుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

– అంగన్‌వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథాకాలన్నింటినీ రద్దుచేయడానికి కుట్ర పన్నుతున్నదని అందుకోసమే అంగన్‌వాడీ, మధ్యాహ్నభోజనం, ఆరోగ్య రంగాలకు నిధుల కేటాయింపులు క్రమంగా తగ్గించితూ పూర్తిగా రద్దుచేసే ప్రయతం చేస్తున్నదని అంగన్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు చెరుకూరి సీతా మహా లక్ష్మి, ఎ.ఐ.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి శింగు నర్సింహా రావు ఆరోపిం చారు. శనివారం ఖమ్మం గిరిప్రసాద్‌భవన్‌లో మందా విమల అధ్యక్షతన జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాతా శిశు సంరక్షణ కోసం 40 సంవ త్సరాలుగా అంగన్ వాడీకార్యకర్తలు ఎన్నో త్యాగాలకోర్చి కృషి చేశారని, అందువల్లే శిశు మరణా ల రేటు గణనీయంగా తగ్గి 1000కి 45 వున్నదని, 2030 నాటికి 12కు తగ్గిం చాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన అమలు జరగాలంటే అంగన్ వాడీ లను పూర్తి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాల న్నారు. ఈ రంగాన్ని ఒక స్కీ మ్‌గా కాకుండా ప్రభుత్వం శాఖగా పరిగ ణించా లన్నారు. ఆకలిగా ఉన్న దేశాలలో మనదేశం వందోస్థానంలో వుంద ని, ప్రజలను ఆరోగ్యమైన పౌరు లుగా తీర్చిదిద్దాలంటే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం కార్మికు లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని డిమాండ్ చేశారు. 45వ ఇండి యన్ లేబర్ కాన్ఫరెన్స్ సూచనల ప్రకారం కనీస వేతం రూ.18 వేలు ఇవ్వా లని, సామాజిక భద్రత కల్పిం చేందుకు ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్, పెన్షన్ ఇవ్వాల న్నారు.ఇందుకోసం దీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నామని ప్రభుత్వం సాను కూలంగా స్పందించలేదని అందుకై జనవరి 17న దేశవ్యాపిత సమ్మె చేయాలని ఎ.ఐ.టి.యు.సి.తో పాటు జాతీ య కార్మిక సంఘాల పిలుపుమేరకు సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఎ.ఐ.టి.యు.సి. జిల్లా నాయకులు మందా వెంకటేశ్వర్లు, అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ నాయ కులు రహిమతున్నీసా, నాగ సత్యావతి, కరుణకుమారి, ప్రశాంతి, వహిదా, రజీయా, శోభ తదితరులు పాల్గొన్నారు.

17న సమ్మె రెండు ప్రభుత్వాలకు కనువిప్పుకలగాలి

– జిల్లా సదస్సులో ట్రేడ్ యూనియన్ నేతలు

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ః దేశ వ్యాప్తంగా ఈనెల 17 జరిగే స్కీంవర్కర్ల సమ్మె అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిపుకలిగేలా చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. శనివారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో స్కీం వర్కర్ల జిల్లా సదస్సు బి. కోటేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈనెల 17న జరిగే సమ్మెలో సమర శంఖరావం పూరించాల న్నారు.ఈ సమ్మెకు దేశ వ్యాప్తంగా అన్ని ట్రేడ్ యూనియన్లు సమ్మెకు మద్దతు ఇస్తు ప్రత్యక్షంగా ప్గొంటున్నాయన్నారు. వివిధ స్కీంలో పని చేస్తున్న అంగ న్‌వాడి, మధ్యాహ్న భోజన, ఆశ, ఎన్‌హెచ్‌ఎం, సర్వశిక్షా అబియాన్, వంటి స్కీంలలో పని చేసే వారందరినీ కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్‌ఐ సౌకర్యం, 45వ ఇండియన్ లేబర్ సిఫారస్‌లను అమలు చేయాలన్నారు. స్కీంల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడంలేదన్నారు. కేంద్ర చేప్పే ప్రతి దానికి రాష్ట్ర ప్రభుత్వం తలాగిస్తుందన్నారు. ఈ దోరణి మానుకొవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ నీతి అవలంబిస్తుదంన్నారు. మాతా, శిశుమరణాలను తగ్గించటం, పౌష్టిహరం లోపాన్ని, పాఠశాల డ్రాపౌట్స్, తగ్గించటం, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెవంచటంలో స్కిం వర్కర్ల కృషి ఎనలేనిదని, అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో పాటు సుప్రింకోర్టు కూడ తెలిపిందన్నారు. స్కీం వర్కర్లలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శింగు నర్సింహరావు, ఐఎన్‌టీయూ జిల్లా నాయకులు కొత్తా సీతారాములు, టీఎన్‌టీయూసీ జిల్లా నాయకులు మందా వెంకటనారాయణ, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఆవుల ఆశోక్ మాట్లాడుతూ బిజేపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రణాళిక సంఘాన్ని రద్దు చేసిందన్నారు. స్కీం పథకాలకు బడ్జెట్‌లో పెంచకపోగా ఖర్చులో కేంద్రం 60 శాతం, 40 శాతం రాష్ట్ర పెట్టాలని నిర్ణయించిందన్నారు. స్కీంలలో నగదు బదలీ అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోగా కేసీఆర్ మద్దతు ఇస్తున్నారన్నారు. స్కీం వర్కర్ల కనీస వేతనం, ఇతర సౌకర్యలపై ఈనెల 17వ తేదిన జరిగే దేశ వ్యాప్త సమ్మెలో స్కీం వర్కర్లు అధిక సంఖ్యలో ప్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిద ట్రేడ్ యూనియన్ల నాయకులు కె. నర్సింహరావు, విష్ణువర్ధన్, ఎం. గోపాల్, సిహెచ్ కుమారి, సీతామహక్ష్మీ, మందా వెంకటేశ్వర్లు, పాషా, వేణు, ఎ. రామారావు, ఎస్ నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో రైతే రాజు



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌బాబు,బాబా

ఆళ్ళపల్లి,డిసెంబర్06,మనం న్యూస్ : వ్యవసాయం బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని,అందుకే రైతులను అన్ని విధాలా..ఆదుకొని రైతును రాజును చేయడమే టీర్ఎస్ లక్ష్యం అని టీఆర్ఎస్ ఆళ్ళపల్లి మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి కొమరం శంకర్ బాబు , ఎస్‌కె.బాబా అన్నారు.మండల కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు సుస్థిరంగా ఉంటేనే రాష్ట్ర ప్రభుత్వం ప్రశాంతంగా ,సుభిక్షంగా ,సస్యశ్యామలంగా ఉంటుం దన్నా రు.అందుకే రైతులను అన్ని విధాల ఆదుకోవడానికి పండించిన పంటలకు మద్దతు ధర అందించడానికి చర్యలు చేపట్టిందన్నారు.కొత్త సంవత్సరానికి కానుకగా 24గంటల కరెంటు రైతులకు ఇవ్వడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.రైతులు పండించిన పంటలకు మార్కెట్‌లో మద్దతు ధర కోసం గత ప్రభుత్వాలపై రైతులు ధర్నాలు చేసేవారని,టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు మేలు చేసే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంద న్నారు .గత కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం వస్తే రాష్ట్రం అంధకారంగా మారుతుందని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ,ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం మీద, రైతుల పట్ల కపట ప్రేమను చూపిస్తుందని వారు విమర్శిం చారు. మార్కెట్‌లో మద్దతు ధర లేకపోతే ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసే విధానం తీసుకోవాలని అధికారులకు సీఎం కేసీఆర్ సూచించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గౌరబోయిన సుబ్బారావు,రైతు ఆత్మ కమిటీ డైరెక్టర్ ముత్య మాచారి, టీఆర్ఎస్ మండల నాయకులు యండీ.అతహర్,తాళ్ళపల్లి వెంకట య్య,గ్రామ టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నరెడ్ల ప్రవీన్,ముడిగ నాగేశ్వర రావు, కల్తి నగేష్,నరేష్,గొగ్గెల సింగయ్య,అంబొజు నారాయణ,వజ్జ నర్సిం హరావు ,వేమూరి సత్యం,తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- కామేపల్లి కెజిబివిని సందర్శించిన రాష్ట్ర పరిశీలకుల బృందం
- రాష్ట్ర పరిశీలకులు వెంకటప్పయ్య



కెజిబివి పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకులు



కామేపల్లి జనవరి 06,మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,వసతి గృహాలల్లో చదువుకుంటున్న బాలబాలికలకు నాణ్యమైన విద్యను అందిం చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పరిశీలకులు వెంకటప్పయ్య అన్నారు. శనివారం కామేపల్లి కెజిబివి విద్యాలయాన్ని రాష్ట్ర పరిశీలకుల బృందం సంద ర్శిం చారు.పలు రికార్డులు,రిజిస్ట్రర్లు పరిశీలించారు.అనంతరం సిబ్బంది పనితీరును స్పెషల్ ఆఫీసర్ సిహెచ్.స్వాతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభు త్వం మెరుగైన వసతులతో పాటు ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ మార్చి తో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలని తెలిపారు.కస్తూరిభా పాఠశాలలో చదువుతున్న బాలికలకు ప్రభు త్వం నాణ్యమైన వసతులను ఏర్పాటు చేయడం,పుస్తకాలను దుస్తులను రాష్ట్రంలోనే అందరికి అందే విధంగా ఏడాది ముందస్తు చర్యలు తీసుకుందని తెలిపారు.విద్యార్థులు ప్రబుత్వం అందజేస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీల కులు ఎన్.అప్పారావు,కామేపల్లి మండల విద్యాశాఖ అధికారి పి.ప్రసాదరావు,ఉపాధ్యాయురాలు జ్యోతి,శిరోమణి,జమున,పార్వతి,కవిత,రజిత,జ్యోతి తదిత రులు పాల్గోన్నారు.

మాదిగల మౌనదీక్షను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న కిన్నెర వెంకటరమణ

వేంసూరు, జనవరి06, మనం న్యూస్ః స్థానిక మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు మాదిగల మౌన దీక్షను జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కిన్నెర వెంకటరమణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడు తూ... మాదిగలంతా ఐక్యమై ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు మాదిగ దం డోర ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కనకపూడి రవి, జ్ఞానమల్లేశ్వరరావు, రావూరి శ్రీను, రత్నకుమార్ పాల్గొన్నారు.

యువత చెడు మార్గం వైపు వెళ్ళొద్దు



టేకులపల్లి, జనవరి 6, మనంన్యూస్; యువత కష్టించి పనిచేసి సమాజాభివృద్ధికి దోహదం చేయాలని టేకులపల్లి ఇన్‌చార్జి ఎస్‌ఐ అరుకుల అనిల్ అన్నారు. మండల పరిధిలోని బోడు పంచాయితీ పెట్రాంచెల్కస్టేజి గ్రామంలో శనివారం యువకులతో జరిగిన అవగాహణ సదస్సులో ఆయన మాట్లాడారు. యువత చెడుమార్గం వైపు వెళ్ళకుండా కష్టపడి చదువుకోవాలని తద్వారా ఉద్యోగాలు సాధించాలని సూచించారు. యువతపై తల్లిదండ్రులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చేదిశగా కొనసాగాలన్నారు. ఈ కార్యకమ్రంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి కోర్టుల చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న జిల్లా జూనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్

బోనకల్, జనవరి06, మనం న్యూస్‌: జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాలలో శనివారం కోర్టుల కేసులు, చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ సెక్రటరీ వినోద్‌కుమార్ పాల్గొని జూనియర్, కేజీబివి విద్యార్థులకు చట్టాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... విద్యార్థులకు చిన్నతనం నుంచే తల్లిదండ్రులు వారి భవిష్యత్తు మార్గ నిర్దేతలు కావాలని, విద్యార్థుల భవితకు పాఠశాల, కళాశాల గురువులే మార్గదర్శకులన్నారు. విద్యార్థుల చదువుల విషయంలో ర్యాంకులు గొప్పల కోసం వారిని మానసిక వత్తిడిలకు గురి చేయవద్దని , యుక్త వయస్సు అమ్మాయిలు,అబ్బాయిలు ఈ వయస్సులో చెడు ఆలోచనలు, అలవాట్లకు దూరంగా ఉండి చదువపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో మహిళలపై లైంగిక దాడులు, బాల్య వివాహాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు పాటుపడాలని , సమాజంలో విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు ఈ చట్టాలపై అవగాహన చాలా అవసరమన్నారు. ఈ అవగాహన లేమి వలన రోజు రోజుకి ఏదో ఒక సంఘటన దాని పరిష్కారం వల్ల కోర్టులు, కేసులు అంటు న్యాయస్థానం మెట్లు ఎక్కడం జరుగుతుందని, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు సమాజంలో ప్రతిఒక్కరికి చట్టాల వలన లాభ, నష్టాలు తెలిపే విధంగా చైతన్యవంతంగా ఆలోచించేటట్లుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్ఐ అలేటి ఇంద్రాసేనరెడ్డి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రవిబాబు, న్యాయవాది వై.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మధిర, జనవరి 6, మనం న్యూస్ : కృష్ణా జిల్లా వీరులపాడు మండలం జయంతి గ్రామంలో నాలుగు మండలాల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో మధిరలోని నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ ప్రతిభ కనపరిచి ప్రథమ బహుమతిని సాధించారని ఆ పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ భోనగిరి నారాయణ శనివారం విలేకరులకు తెలిపారు. మధిర, ఎర్రుపాలెం, వీరులపాడు కంచికచర్ల మండలాల పరిధిలో నిర్వహించిన ఈ పోటీల్లో తమ పాఠశాలలో చదువుతున్న పి. స్వాతి, ఎం. రాఘదివ్య, జె. భవాని, వై. నీరజ, పి. సాయి వర్షితలు ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించారన్నారు. ఇటీవల ఎలక్షన్ కమీషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి. స్వాతి ఎంపికయ్యారని తెలిపారు. క్విజ్ పోటీల్లో ప్రతిభ కనపరిచి ప్రథమ బహుమతి గెలుచుకున్న రూ. 5 వేల రూపాయలు అందుకున్న విద్యార్థులను ఎంఇవో వై. ప్రభాకర్, కరస్పాండెంట్ బోనగిరి నారాయణ, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.


గెలుపొందిన నారాయణ విద్యార్థులకు బహుమతులు

రైతు సంక్షేమమే ప్రభుత్వలక్ష్యం




మాట్లాడుతున్న డాక్టర్ లక్కినేని రఘు

కల్లూరు రూరల్, జనవరి06, మనం న్యూస్‌: వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటూ రైతుల కుటుంబాలు వెలుగులతో నిండాలని రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు అన్నారు. శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వాలు రైతులకు అందించని సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అందిస్తున్నారని, రైతులకు రుణమాఫీ, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, వ్యవసాయానికి ఎకరాకు రూ.4వేలు పెట్టుబడి, 24గంటల ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి దేశంలోనే అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా ఉంచారన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ వలన రైతులకు కలిగే ప్రయోజనాలు వివరించారు. ఆటో స్టాటర్స్‌ని తొలగించవల్సిన ఆవశ్యకతను రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వరరావు, గ్రామ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏఈఓలు నరేష్, హుస్సేన్, గ్రామరైతులు, మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు రికార్డులను తనిఖీ చేసిన జిల్లా అధనపు జడ్జి

.మధిర, జనవరి 6,మనం న్యూస్ : మధిర జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోని కేసులకు సంబంధించిన రికార్డులను జిల్లా అదనపు జడ్జి ఎన్. ప్రేమలత శనివారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాంగంగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోని సివిల్ క్రిమినల్ ఎక్సైజ్, కుటుంబ తగాదాలకు సంబంధించిన రికార్డులను ఆమె తనికీలను నిర్వహించారు. కేసులకు సంబంధించిన వివరాలను జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మధుమతిని అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించిన రికార్డుల నిర్వహణపట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. మధిర కోర్టుకు వచ్చిన జిల్లా అదనపు జడ్జికి మధిర మున్సిఫ్ మెజిస్టేట్ కోర్టు న్యాయమూర్తి రాజేష్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాసంశెట్టి కోటేశ్వరరావు, న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఈవి ప్రభాకర్, దిరిశాల జగన్మోహన్‌రావు, కట్టా పూర్ణచంద్రరావు, కాపూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మధిర కోర్టులో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా అధనపు జడ్జి ప్రేమలత

టి మాస్ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో సర్వే

బోనకల్, జనవరి06, మనం న్యూస్‌: మండల పరిధిలోని పెద్దబీరవల్లి, చొప్పకట్లపాలెం గ్రామాల్లో శనివారం మండల టిమాస్ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో ప్రభుత్వం పేద ప్రజలకు ప్రకటించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు, ఎస్సీలకు మూడు ఎకరాల భూమి, బీసీలకు కులవృత్తులకు అందించే ప్రోత్సహాకాల మీద ప్రతి ఇంటికి వెళ్లి సర్వేలు నిర్వహిస్తున్నారు. ఈ సర్వే కార్యక్రమంలో మండల సిపిఎం సెక్రటరీ దొండపాటి నాగేశ్వరరావు, మర్రి తిరుపతిరావు, గుగులోతు నరేష్, చింతల చెర్వు కోటేశ్వరరావు, మాదినేని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- ఎస్.సి కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.సి కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

తల్లాడ జనవరి 06 మనం న్యూస్: ప్రజలకు సంక్షేమ పథకాలు అం దించటమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని ఎస్.సి కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శనివారం తల్లాడలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టడంలో తెలంగాణ ప్రభుత్వంముందు ఉంది అని, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల విద్యుత్, ఫిం చన్లకు సంబంధిం చి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుం దని రాబోయే కాంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడు ఉన్నారు. ఈ సమావేశంలో టి.ఆర్.ఎస్. నాయకులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, సరికొం డ వీరంరాజు, కోడూరు వీరకృష్ణ, మిట్టపల్లి సర్పం చ్ పోట్రు శరత్‌బాబు, శీలం కోటారెడ్డి, పగిడిపల్లి లాజరు, కోడూరు రాము, మారెళ్ళ మల్లిఖార్జునరావు,తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న పాయం

మణుగూరు, జనవరి 06, మనం న్యూస్ : మణుగూరు మండలంలో పలు అభివృద్ధి పనులలో భాగంగా సమితిసింగారం ఆర్టీసీ డిపో ముందున్న ఏరియాలో 7 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం ఉదయం 9 గంటలకు పినపాక నియోజక వర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుప్రారంభించన్నుట్లు పత్రికా ప్రకటలో తెలిపారు. అనంతరం అశోక్ నగర్‌లోని బీసీ హాస్టల్ వెనుక ఏరియాలో 2.50 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డను ఉదయం 9.30 ని, లకు ప్రారంభించున్నన్నారు. అనంతరం 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్‌వాడి కేంద్రం, హెల్త్‌సెంటర్ కు భూమిపూజ చేయనున్నారు.10 గంటలకు రాజీవ్‌గాంధీనగర్‌లో 5 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డను, 10.30 ని, సుందరయ్యనగర్ 2.16 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డను, అనంతరం బెస్తగూడెంలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డను పాయం ప్రారంభించన్నుట్లు తెలిపారు.

రాహుల్ సమక్ష్యంలో కాంగ్రెస్‌లోకి కారేపల్లి నేతలు



కారేపల్లి: టీఆర్ ఎస్ కు రాజీనామా చేసిన నేతలు శనివారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. టీఆర్ఎస్‌కు రాజీనామా చేసి డిల్లికి బయలుదేరిన మాజీ ఎంపీపీ బానోతు దేవ్లానాయక్, నాయకులు అడ్డగోడ ఐలయ్య, దమ్మాలపాటి ప్రసాద్, దుగ్గినేని సత్యనారా యణ, దారావత్ చిన్నానాయక్‌లు రాహుల్ సమక్షంలో చేరారు. వైరా నియోజ వర్గం నుండి మాజీ ఎమ్మెల్సీ పోట్లనాగేశ్వరరావు, టీడీపీ వైరా ఇంచార్జి మాలో తురాందాస్, వెల్లంకి వెంకటేశ్వర్లు కూడా రాహుల్ సమక్షంలో పార్టీ లోచేరారు. ఎంపీ రేణుకాచౌదరి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పార్టీలోచేరిన వారిని అభినం దించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు నేతలు పగడాల మంజుల, శాగంటి లక్ష్మన్, తుమ్మలపల్లి జగ్గయ్య, పగడాల మోహన్‌కృష్ణలు ఉన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించండి

- సిద్దారం గ్రామస్థులు



మాట్లాడుతున్న జాజిరి శ్రీన

సత్తుపల్లి జనవరి 06 మనం న్యూస్(రూరల్);తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య వేధిక (టీమాస్) అద్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో బాగంగా రెండవ రోజు సిద్దారం గ్రామంలో పర్యటించింది ఈ సందర్బముగా సిద్దారం వార్డులు,గ్రామాలలోని సమస్యలను ప్రజలు టీమాస్ దృష్టికి తీసుకువచ్చారు కొత్త కాలువ ఇందులో ముఖ్యంగా కోత్తగా కాలువ సనులు మొద లుపెట్టిన్నప్పుడు ఇంతకు ముందున్న పాత బ్రిడ్జిని కూల్చివేసారని మరలా దానిని నిర్మించకపోవడంతో కాలువ అవతల ఉంటున్న సుమారు పది కుటుంబాలు వారు సిద్దారం రావాలన్నా సత్తుపల్లి రావాలన్నా మూడు కిలోమీటర్లు అదనంగా రావల్సివస్తుందని తిరిగి బిడ్జి నిర్మించాలని కోరారు అదేవిధంగా ఇక్కడ ప్రభుత్వ భూమి 7 ఎకరాలకు పైగా ఉందని ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ళు సరిపోవని ప్రభుత్వం వేంటనే అర్హులను గుర్తించి ఆ స్థలంలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇప్పించాలని అంతేకాకుండా శ్మశాన వాటికకు హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయించాలని ఇంతకుమందు గ్రామ పంచాయితి ద్వారా నీటి ఎద్దడి లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో వేసిన పైపులైన్ పని చెయ్యటం లేదని దానికి గేట్ వాల్వ్ బిగించి నీట్టి ఇబ్బంది లేకుండా చేయాలని,ఎప్పటి నుండో వాటర్ ట్యాంక్‌ని శుభ్రం చెయ్యడం లేదని దాని వల్లన నీరు వచ్చినప్పుడు వాసన మరియు పాకుడు వస్తుందని అంతేకాకుండా నీరు కూడా ఎక్కువ సమయం వదలక పోవడం వల్లన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని సిద్దారం గ్రామ ప్రజలు తెలియజేసారు ఈ సందర్బముగా టీమాస్ జిల్లా అద్యక్షుడు మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలపై త్వరలోనే టీమాస్ ఆద్వర్యంలో పెద్దఎత్తున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని కార్యచరణను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టీమాస్ జిల్లా సహయ కార్యదర్శి జాజిరి శ్రీను,ఎలగం రాము,భల్లా రామకృష్ణ,వాసం పాండురాజు,లక్ష్మి,రమాదేవి తదితరలు పాల్గోన్నారు.

నగర పంచాయితి ప్రజలు అబద్ధాలు చెప్పాలంటా !



మాట్లాడుతున్న కూసంపూడి రవీంద్ర

సత్తుపల్లి జనవరి 06 మనం న్యూస్(రూరల్);పట్టణ పరిదిలోని బాజాపా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో బాజాపా రాష్ట్ర కార్యదర్శి కూసంపూడి రవీంద్ర మాట్లాడుతూ సత్తుపల్లి నగర పంచాయితి అధికారులు,పాలకవర్గం తీరు హస్యాస్పందంగా ఉందని నగర పంచాయితీలో త్వరలో జరగబోవు స్వచ్ఛ్ సర్వేక్షణ సర్వేలో సగర పంచాయితి పరిదిలో చెయ్యని పనులను కూడా చేసినట్లుగా చెప్పాలని ప్రశ్నలన్నీటికి అనుకూల సమాధానాలు చెప్పాలని కోరుతూ నగర పంచాయితి పాలకవర్గం,అధికారులు కరపత్రాలు ,మైకు,ప్లేక్సీల ద్వారా చేస్తున్న ప్రచారం హస్యాస్పదంగా ఉందని విమర్శించారు సత్తుపల్లి పట్టణంలో పబ్లిక్ టాయిలెట్లు కోసం బాజాపా ఆద్వర్యంలో ఆందోళన చేసినప్పటికి ఇంతవరకు నిర్మించలేదని చాలా ప్రాంతాలలో డ్రైనేజి వ్యవస్థ లేక మురుగునీరు నిలిచి ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని సర్వీస్ లేవల్ ఒప్పందం ఒకటి ఉందని ప్రజలకు కనీసం అవగాహన కల్పించే ప్రయత్నం చేయలేదని స్వచ్చత మ్యాప్‌గాని ఏ ఇతర స్వచ్చభారత్ విదివిదానాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చెయ్యకుండా స్వచ్ఛ్ సర్వేక్షణ్ 2018లో అడగబోయో ప్రశ్నలను ప్రచారం చేస్తూ వీటికి అనుకూలంగా సమాధానాలు చెప్పాలంటూ కోరటం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాష్కర్ణి వీరంరాజు,పట్టణ

అద్యక్షుడు భుక్యా శ్యాంసుందర్ నాయక్,జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు,మండల అద్యక్షులు మున్నా మిశ్రా,జిల్లా కార్యవర్గ సభ్యులు మాదిరాజు కిరణ్,భానోత్ విజయ్,బండారు వెంకటేశ్వర్లు, సాయిచంద్ర,మహేష్,శ్రీకాంత్,రాజేశ్వర్‌రెడ్డి,తదితరంలు పాల్గోన్నారు

ఇదేనా స్వచ్ఛ భారత్?

ఇందల్‌వాయి, జనవరి 6 మనంన్యూస్ : ఇందల్‌వాయి బస్టాండ్‌లో మాల మూత్ర విసర్జన బాత్‌రూంలు పెండింగ్‌లోనే ఉన్నాయి. బస్టాండ్‌లో ప్రయాణీకులు దృష్ట్యా మూత్ర విసర్జనకు ఇబ్బంది అవుతుందని తెలిపారు. బాత్‌రూం పనులు చేయకపోవడంతో ఎక్కడంటే అక్కడే మూత్రవిసర్జన చేస్తున్నారని తెలిపారు. వెంటనే బస్టాండ్‌లో బాత్‌రూం కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కోరారు.

యాష్ ట్యాంకర్లకు అనుమతి నిరాకరణ



ట్యాంకర్ల డ్రైవర్లతో మాట్లాడుతున్న సిఐ రాఘువేంద్రరావు

పాల్వంచ,జనవరి 06,మనం న్యూస్:పాల్వంచ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ నియంత్రణ చర్యలలో భాగంగా యాష్ ట్యాంకర్ల డ్రైవర్లను,కెటిపియస్ యాజమాన్యాన్ని శనివారం పిలిపించి సిఐ రాఘువే ంద్ర రావు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది.పాల్వంచ పట్టణంలో ట్రాఫిక్ పెరగడంతో ప్రజలు పడే ఇబ్బందిని,రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం యాష్ ట్యాంకర్లకు కొన్ని సమయాలను కేటాయించారు.ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు యాష్ ట్యాంకర్లకు అనుమతి నిరాకరిం చడమై నదని సిఐ రాఘువేంద్రరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ ట్రాఫిక్ ఎస్ఐ ఉదయ్ కిరణ్, డ్రైవర్లు,కెటిపియస్ అధికారులు పాల్గో న్నారు.

7న పద్మశాలీ ఉద్యోగుల సంఘం 5వ వార్షికోత్సవ సభ



పద్మశాలీ ఉద్యోగుల సంఘం 5వ వార్షికోత్సవ సభ పోస్టర్లను అవిష్కరించిన దృశ్యం

తల్లాడ జనవరి 06 మనం న్యూస్: పద్మశాలీ ఉద్యోగుల సంఘం 5వ వార్షికోత్సవమును ఈ నెల 7న ఖమ్మంలోని ఐ.యం.ఏ హాల్‌నందు ఉదయం 930 గం॥లకు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్, పిల్లలమర్రి కొం డలరావు తెలిపారు. శనివారం తల్లాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఏర్పడి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం గా సంఘానికి చెం దిన 2018 క్యాలెం డర్‌ను ఆవిష్కరించనున్నట్లు, అలాగే పేద పద్మశాలి విద్యార్థులకు వారియొక్క చదువు కొరకు నగదును అం దజేయనున్నట్లు తెలిపారు. అనంతరం వార్షికోత్సవానికి సంబందిం చిన పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈ వార్షికోత్సవ సభకు బొమ్మ రాజేశ్వరరావు, కార్పోరేటర్ కమర్తపు మురళీ, జెల్లా లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఎంపి.డి.ఓ ఉదారి పద్మ, వనం లక్ష్మణరావు, గాజ నాగేశ్వరరావులు ముఖ్య అతిధులుగా హాజరు కానున్నట్లు తెలిపారు.

దసరా మండపంలో రాపత్తు ఉత్సవం

- ఉత్సవంలో పాల్గొన్న డా.కాంతారావు దంపతులు

భద్రాచలం, జనవరి6, మనం న్యూస్ : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా శనివారం గవర్నమెంట్ ఆసుపత్రి సమీపంలో ఉన్న దసరా మండపంలో అత్యంత వైభవోపేతంగా స్వామి వారికి రాపత్తు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. వేకువజామునే శ్రీసీతారామచంద్రస్వామి వారికి గర్భగుడిలో విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, ఆరాధన నిర్వహించారు. అనంతరం దర్బారు సేవ తదుపరి స్వామి వారిని ఊరేగింపుగా పట్టణ మాడ వీధుల గూండా దసరా మండపంలోకి తీసుకువచ్చి మండపంలో ఆసీనులను చేసారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో మొదటిగా పగల్‌పత్ సేవలు అనంతరం రాపత్తు సేవలు నిర్వహిస్తారు. ఉదయం సమయంలో చేసే పూజలను పగల్‌పత్ సేవలని, రాత్రి సమయంలో చేసే సేవలను రాపత్తు సేవలని అంటారు. స్వామి వారికి మొట్టమొదటిగా రాపత్తు సేవలను డిఎస్పీ బంగ్లాలో పోలీస్ అదికారుల సమక్షంలో రాపత్తు ఉత్సవం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో, పురుషోత్త పట్టణం, శ్రీకృష్ణాలయం, విశ్రాంతి మండపం, నిర్వహించారు.శనివారం సాయంత్రం పట్టణంలోని మారుతి పారామెడికల్ సంస్థ ఆధ్వర్యంలో రామయ్యకు రాపత్తు ఉత్సవాన్ని నిర్వహించారు. మారుతి పారా మెడికల్ సంస్థల చైర్మన్ ఎస్ఎల్ డా.కాంతారావు దంపతులు చేతులు మీదుగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఉత్సవాన్ని గత 5సంవత్సరాలలుగా జరిపిస్తున్నారు.దసరా మండపంలో ఆద్యాత్మిక శోభ ఉట్టిపడే విదంగా రామయ్యకు ప్రత్యేక అలంకారం నిర్వహించారు. రాపత్తు ఉత్సవం అనంతరం కళాశాల విద్యార్థినీలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. దసరా మండ పంలో జరిగే రాపత్తు ఉత్సవం చూసేం దుకు పట్టణ ప్రజలు వందలాదిగా హాజరైనారు. చిన్నారులు, విద్యార్థులు ఆలపిం చిన భక్తి పాటలతో యావత్ భక్తులు భక్తితో ఊగిసలాడారు. నిర్వహించిన సాంస్కృ తిక కార్యక్రమాలు భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి.



భద్రాచలం, రాపత్ ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

హైస్కూల్ లేక ఇబ్బందులు

- రెవెన్యూ గ్రామం ఏర్పాటు చేయాలి
- టీమాస్ అధ్యయన యాత్ర సమస్యల వినతి



కారేపల్లి: విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలుపోతున్న ఏలికలారా మా మేజర్ గ్రామపంచాయతీ అయిన భాగ్యనగర్‌తండా లో హైస్కూల్ లేక పేదలు విద్యకు దూరం అవుతున్న పట్టింపు లేదా అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. టీమాస్ సమస్యల అధ్యయన యాత్ర శనివారం భాగ్యనగర్‌తండా, బీసీ కాలనీ, భరత్‌నగర్‌కాలనీ, అప్పాయిగూడెంలలో నిర్వహించారు. టీమాస్ బృందానికి గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. భాగ్యనగర్‌తండాలో ప్రాధమికోన్నతపాఠశాలమాత్రమే ఉందని హైస్కూల్ విద్యనభ్యసించాలంటే 6 కిలోమీటర్లదూరంలోని ఇల్లందు కాని కారేపల్లి వెళ్లాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోయారు. బడి దూరంగా ఉండటంతో గిరిజన పేదలమైన మా పిల్లలను బడి పంపటం కష్టంగామారటంతో మధ్యలోనే నిలిపివేస్తున్నట్లువారు తెలిపారు. ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామంలో భాగ్యనగర్‌తండాతోపాటు మరో 5 గ్రామాలు కలిసి ఉండటంతో భూరికార్డులు, ధృవీకరణలు కావల్సిన వచ్చినప్పుడు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు విన్నవించారు. బీసీ కాలనీ, భరత్‌నగర్, అప్పాయిగూడెంలో త్రాగునీటి సమస్య, ఇండ్లు, అంతర్గత రహదారుల సమస్యలను టీమాస్ దృష్టికివచ్చాయి. ఈకార్యక్రమంలో టీమాస్ నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, అన్నవరపు కృష్ణ, పానిన్ని నాగేశ్వరరావు, కె.రాయమల్లు, సోమందులవెంకటేశ్వర్లు, ఎస్.నాగమణి, భూక్యా మాన్‌సింగ్, వాంకుడోతు గాంధీ, భూక్యా తోప్యా, వాంకుడోతు ధర్మసింగ్ తదితరులుపాల్గొన్నారు.

ప్రభుత్వం భగీరధ పేరుతో వేలకోట్లు దోచుకుంటుంది

మణుగూరు, జనవరి 06, మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు పూర్తి కావొస్తున్న రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గింగిడి అక్కడే ఉందని తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు శనివారం మణుగూరులోని టీడీపీ కార్యాలయలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి తప్పా టీఆర్ఎస్ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమీ లేదని మిషన్‌భగీరధ పేరుతో 50 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి చేస్తున్న పనులు ఇప్పటికి 50 శాతం కూడా పూర్తికాలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడుదాదపు 70 శాతం గ్రామాలకు నీటి సౌకర్యం ఉందని , 5,6 వేల కోట్లతో పూర్తి కావాల్సిన పనులను వేల కోట్లు ఖర్చుపెట్టి కేసీఆర్ కుటుంబం కమీషన్లు దండుకుంటు ందన్నారు. ఇలా మిషన్‌భగీరధ, మిషన్‌కాకతీయ పధకాలతో వేలాదికోట్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని, దీని ద్వారా 10శాతం కూడా ప్రజలకు ఉపయోగం లేదన్నారు. అంతేకాకుండా ప్రాజెక్టుల రిడిజైనింగ్ పేరుతో 2 లక్షల కోట్ల వరకు కేసీఆర్ కుటుంబం దోచుకుందన్నారు. భవిష్యత్తులో పధకాలు ఏమౌతాయె తెలియని పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాగే కేజీ టూ పీజీ విద్య రాష్ట్రం ఎక్కడా అమలుపరచలేదని జిల్లాలో దళితులకు 100 ఎకరాలు కూడా పంచలేదన్నారు. ఇలా ప్రభుత్వం మాయ మాటలతో ప్రజాపాలన సాగిస్తుందని, ఇప్పటికైనా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే పనులను మానుకొని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేవి.రావు, టౌన్ అధ్యక్షులు కూచిపూడి బాబు, వట్టం నారాయణ, పుచ్చకాయల శంకర్, కొమరం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే టీమాస్

మణుగూరు, జనవరి 06, మనం న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీమాస్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తున్నట్లు టీమాస్ మండల కన్వీనర్ బండి రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయలంలో టీమాస్ మండల కమిటి సమావేశంలో కొడిశాల రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బండి రాజేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి , వాటి పరిష్కారం కోసం పోరాటాలుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో టీమాస్ సభలు నిర్వహించి ప్రతి గ్రామంలో ఉన్న అన్ని కులాలలో గ్రామ కమిటిని వేస్తామని ఆయన అన్నారు. సామాజిక న్యాయం తెలంగాణలో వున్న 93శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటి, అగ్ర వర్ణలో ఉన్న పేదల కోసం టీమాస్ పని చేస్తుందని సామాజిక న్యాయం జరగకుండా బంగారు తెలంగాణ సాధ్యం కాదని , ప్రజతకు సామాజిక తెలంగాణ కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటి వర్గాల ప్రజలు, సంఘాల ప్రజలందరు పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీమాస్ నాయకులు నైనారపు నాగేశ్వరరావు, రాములు, బీసీ నియా బ్రహ్మణ సంఘం నాయకులు భాస్కర్, చల్లా వెంకన్న, పులి సోమనర్సయ్య, రాజు, సాంబయ్య,పద్మ, కోండ్రు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 7)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కోసారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్థాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

ఆత్మ డైరెక్టర్ల నియోజకవర్గ స్థాయి సమావేశం

ములకలపల్లి, జనవరి 6 మనం న్యూస్ : మండల కేంద్రమైన ములకలపల్లిలోని స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆత్మ కమిటీ నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఏడీఏ అఫ్జల్ బేగం హాజరై మాట్లాడారు. ఆత్మ పథకం ద్వారా 2017, 2018 సంవత్సరాలకు గాను వ్యవసాయ సాంకేతికతను పెంచడానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప ట్టాల్సిన వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాల ఏర్పాటు, రైతు శిక్షణా శిబిరాలు, రైతు విజ్ఞానయాత్రల నిర్వహణ వంటి విషయాలపై చర్చిం చారు.అదేవిధంగా ఆత్మ పథకం ద్వారా రానున్న నిధులను ఏ విధంగా ఖర్చుచేయాల్సిన విషయంపై



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ అఫ్జల్ బేగం

డైరెక్టర్లతో చర్చించారు. అదేవిధంగా రైతులను తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధంగా వ్యవసాయ సాగు పద్ధతుల వైపు మక్కువ కలిగే విధంగా వ్యవసాయశాఖ అధికారులు, ఆత్మ కమిటీ సభ్యులు కృషిచేయాలని ఆమె తెలిపారు. ప్రస్తుత తరుణంలో పామాయిల్ సాగు లాభదాయకండా ఉందని, ఈ పంట సాగుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తున్న నేపధ్యంలో రైతులు పామాయిల్ సాగు చేపట్టే విధంగా వారిని చైతన్యపర్చాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ తాండ్ర బుచ్చిబాబు, ములకలపల్లి ఏవో కరుణామయితో పాటు ఇతర మండలాల ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విగ్రహాన్ని తొలగించడం అమానుష చర్య

దుమ్ముగూడెం, జనవరి 6, మనం న్యూస్: డివైఎఫ్ఐ కార్యకర్తల మండల కమిటీ సమావేశం శనివారం లక్ష్మీనగరంలో జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు గుడ్ల సాయిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసు లోనేప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ దేశానికి ఆదర్శప్రాయుడని అలాంటి వ్యక్తి విగ్రహాన్ని తొలగించడం సరికాదన్నారు. నేటి యువత భగత్‌సింగ్ ఆశయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో దేశం గర్వించ దగ్గ మహనీయుల విగ్రహాలను తొలగించడం సరికాదన్నారు. తొలగించిన భగత్‌సింగ్ విగ్రహాన్ని తిరిగి అక్కడే ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల డివైఎఫ్ఐ సభ్యులు బేరి ఉపేందర్ రెడ్డి, గుడ్ల అభినయ సాయిరెడ్డి, అంగడి జానకిరాం, రేపాక భరత్, పృధ్వీరాజ్, కరుణాకర్ రెడ్డి, సందీప్, జగపతి, సాయికిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ పేలి యువకునికి తీవ్రగాయాలు



గాయాలపాలైన యువకుడు రవి

ములకలపల్లి, జనవరి 6 మనం న్యూస్ : సెల్‌ఫోన్ పేలి యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని పూసు గూడెం పంచాయతీ సంజీవ ఎల్లి గ్రామంలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసి ంది. దీనికి సంబం ధించి బాధితుడు తెలిపిన వివరా లిలా ఉన్నాయి. మండల ంలోని సంజీవపల్లి గ్రామా నికి చెందిన ఊకే రవి రోజు వారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో జనవరి 4న గురువారం రాత్రి పాల్వంచలోని దుర్గా మెగా సెల్ షోరూంలో సెల్‌ఫోన్‌ను రూ.3499లకు కొనుగోలు చేశాడు. ఫోన్‌ను తీసుకుని ఇంటికి వెళ్లి నిద్రిస్తూ పాటలు వింటున్న సమయంలో ఒక్కసారిగా పెద్దశబ్దంతో సెల్‌ఫోన్ పేలింది. ఈ ఘ టనలో రవి ముఖానికి, మెడకు తీవ్రగాయాలయ్యాయి. ఈ శబ్దానికి చుట్టుపక్కల వారు రవి ఇంట్లోకి వెళ్లి బాధితుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందిన అనంతరం రవి శనివారం స్థానిక పోలీ సుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇదిలా ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చైనా కంపెనీ సెల్‌ఫోన్లను విక్రయించకూడదని చెబు తున్నప్పటికీ దుకాణదారులు కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకమైన ఫోన్లను అమ్ముతున్నారని, దీనివల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు దుకాణదారునిపై చర్యలు తీసుకుని బాధితునికి నష్టపరిహారం ఇప్పించాలని స్థానికులు కోరుతున్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆళ్ళపల్లి,డిసెంబర్06,మనం: పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి అజ్మీరా జగన్ మర్కోడు జెడ్‌పీఎస్‌ఎస్ నందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఉపాధ్యాయులు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ..విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించాలన్నారు. అనంతరం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారినికి భవిష్యత్ పోరాటాలకు సంసిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాయిరాం, జోగరావు, చంద్రు,బాబూరావు, వీరన్న, హతిరాం,తతదితరులు పాల్గొన్నారు.

మనం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్.సి కార్పోరేషన్ చైర్మన్

.తల్లాడ, జనవరి 06, మనం న్యూస్:మండల కేం ద్రమైన తల్లాడలో శనివారం మనం దినపత్రిక 2018 క్యాలెం డర్‌ను తెలంగాణ రాష్ట్ర ఎస్.సి కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆవిష్కరిం చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూప్రారంభిం చిన దగ్గరనుం డి మనం దినపత్రిక వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్నారని, ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్తున్నారని,వాస్తవాలను ప్రచురిస్తున్న దినపత్రికగా ప్రజల మన్ననలను పొం దుతుం దని అన్నారు. భవిష్యత్తులో కూడా మనం దినపత్రిక ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉం టూ పనిచేస్తుం దని అన్నారు.రాబోయే రోజులలో కూడా మనం దినపత్రిక ప్రజలకు దగ్గర కావాలని అన్నారు. ఈ క్యాలెం డర్‌ను ఆవిష్కరిచిన వారిలో తల్లాడ రిపోర్టర్ ఆర్.సి ఇన్‌చార్జ్ తాళ్ళూరి దర్గయ్య, టి.ఆర్.ఎస్. నాయకులు రెడ్డెంవీరమోహన్ రెడ్డి, సరికొండ వీరంరాజు, కోడూరు వీరకృష్ణ, మిట్టపల్లి సర్పం చ్ పోట్రు శరత్‌బాబు, శీలం కోటారెడ్డి, పగిడిపల్లి లాజరు, కోడూరు రాము, మారెళ్ళ మల్లిఖార్జునరావు,తదితరులు పాల్గొన్నారు.



మనం దినపత్రిక క్యాలెడర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్.సి కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

సిపియం మండల కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు

నేలకొండపల్లి జనవరి 6,మనం న్యూస్: పేదల పక్షపాతిగా పేరెన్నికగన్న అమరజీవులు నూతక్కి గంగాధర్‌రావు, కొలికపొంగు మైసయ్యల ఆశయ సాధనకు ఉద్యమించాలని సిపియం మండల కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరావు, వైస్ ఎంపిపి రచ్చా నర్సింహారావు పిలుపునిచ్చారు. శనివారం వారిరువురి 26 వర్ధంతి వేడుకలను నేలకొండపల్లి పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత వారి స్మారక స్థూపాల వద్ద చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ గంగాధర్‌రావు, మైసయ్యలు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం అంకిత భావంతో ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ అభివృద్ది కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. నేడు రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి ఇచ్చిన హామీలను మరచి నిరంకుశ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సా రధ్యంలో రాష్ట్ర సమగ్రామభివృద్ది, సామాజిక తెలంగాణే లక్ష్యంగా అనేక పోరాటాలు, ఉద్యమాలు సాగిస్తున్నారన్నారు. ప్రస్తుత కేసిఆర్ పాలనకు వ్యతి రేకంగా ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలో టి మాస్ ద్వా రా అనేక సామాజిక ప్రజా సంఘాలు, పార్టీలు, స్వ చ్ఛంద సంస్థలను ఐక్యం చేసి పోరాటాలను ఉద్య తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోరాటాలలో గ్రామీ ణ ప్రాంతాలలోని యువత, మహిళలను బాగా స్వాములను చేయడంలో పార్టీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలన్నారు. అట్టడడుగున వున్న పేదలకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ఉద్య మిం చడమే గంగాధర్‌రావు, మైసయ్యలకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో గం గాధర్ కుమారుడు భార్గవ్, పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు, కొల్లి రాధాక్రిష్ణమూర్తి, రా వెళ్ళ సుదర్శన్‌రావు, సిరికొండ ఉమామహేశ్వరీ, భూక్యాక్రిష్ణ, కేవిరెడ్డి, కేవిచారీ, చిన్నచారీ, పగిడి కత్తుల నాగేశ్వరరావు, గంజికుంట్ల వెంక టయ్య, మందడపు మురళీక్రిష్ణ తస్నీరు రామా రావు, వల్లంచెట్ల భాస్కర్‌రావు, మున్నంగి లక్ష్మీ, శ్రీదేవి, అ ప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

రెబ్బవరం ఎస్‌సి కాలనీ పాఠశాల నిర్మించాలని టీమాస్ డిమాండ్

- **వారాబంది ఈ నెల 15 తేది వరకు పొడిగించాలి**

వైరా జనవరి 06 మనం రూరల్ న్యూస్ : రెబ్బవరం ఎస్‌సి కాలనీ పాఠశాల ఈ విద్యా సంవత్సరం శిధిలావస్థలో ఉందని విద్యాశాఖాధికారులు పాఠశాలను పూర్తిగా పడవేశారని . విద్యార్థులు ఎండకు పరదాలు కట్టి ,ఆ పరదాల క్రిందనే విద్యా నేర్చుకుంటున్నారని టిమాస్ జిల్లా నాయకులు బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీమాస్ ఫోరం ఆధ్యయన యాత్ర సర్వేలో భాగంగా మండల పరిధిలోని రెబ్బవరం ,కొండకూడిమ గ్రామాలలో జరిగిన సభలో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక



రెబ్బవరం ఆధ్యయన యాత్రలో బొంతు రాంబాబు, బొడేపూడి

లేకపోవటంతో గత సంత్సరం ఖరీఫ్ సీజన్‌కు వరి పంట సాగు చేయలేకపోవటంతో రైతులు నష్ట పోయారని, ఈ రబీకి నీరు విడదల ఈ నెల 15 తేది వరకు పొడించాలని చివర పోలాలు పంట సాగు పూర్తి కాలేదని ఈ నెల 15 తేది లోగా రైతులు పూర్తిగా వరిసాగు పూర్వవుతుందని ఈ 15 తుది నుండి వారబంది అధికారులు నిర్వహి ంచాలని అయన అన్నారు. గత రెండు రోజుల క్రింత ఐబి అధికారులకు ఈ నెల 15 తేది తరువాత వారబంది అమలు చేయాలని వినతి పత్రం అందజేయంటం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో టీ మాస్ మండల నాయకులు తోట నాగే శ్వరరావు,, బోడేపూడి వీరభద్రం,సుంకర సుధాకర్, నల్లమోతు వెంకటనారాయణ, సుంకర ఉదయ్ భాస్కర్, బాజోజ రమణ, విసి సత్యనారాయణ, తూము సుధాకర్ కోప్పు ల వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు అమరనేని వెంకటేశ్వరరావు, మడిపల్లి రాంబాబు,చిత్తారు నాగరాజు, షేక్ మజీద్, షేక్ సెహనాబీ, యాకొబు, దొంతిబోయిన వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

- శిథిలావస్థలో మండల విద్యావనరుల కేంద్రం
- పది సంవత్సరాలుగా ఇరుకు గదిలోనే కార్యాలయం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులు

లక్షలు ఖర్చు పెట్టి నిరుపయోగంగా ఎంఆర్సీ భవనం



నిరుపయోగంగా ఉన్న ఎంఆర్సీ భవనం

బోనకల్, జనవరి06, మనం న్యూస్: మండల విద్యాలయల కు కేంద్ర బిందువైన విద్యావనరుల కేంద్రం పది సంవత్సరాలు గా వాడకుండా వదిలి వేయడంతో నిరుపయోగంగా, నిర్మానుశం గా మారింది. వివరాల్లోకి వెళితే... బోనకల్ మండల కేంద్రంలో తహాశీల్దార్, అభివృద్ధి అధికారుల కార్యాలయాలకు కోతవేట దూర ంలో మండల విద్యాధికారి కార్యాలయం ఉంది. ఈ భవనం మం చి విస్తీర్ణంగా, విశాలంగా నిర్మించారు. ఇందులో కొన్ని రోజులు విధులు కూడా నిర్వహించారు. అయితే రైల్వేస్టేషన్‌కు ఈ భవనం దగ్గరగా ఉండటంతో చుట్టు కాంపౌండ్ వాలు నిర్మాణం వలన ఈ ఆఫీసులో 2 కంప్యూటర్లు, కొంత పర్నిచర్ చోరికి గురి అయింది. అప్పటినుండి ఆఫీసులో కంప్యూటర్లు,పర్నిచర్, ఆఫీస్ ఫైల్స్ మండల విద్యాధికారి కార్యాలయంలో ఒక ఇరుకు చిన్న గదిలో సర్దుకొని ఆ గదిలో కార్యాలయం కొనసాగిస్తున్నారు. ఈ గదిలో ఎంఈఓ, నలుగురు ఉపాధ్యాయులు కూర్చొని మాట్లాడటానికి కూడా సరైన వైశాల్యంగా లేదు. అందుకు తోడు మండల పరిధిలోని 48స్కూళ్ళ హెచ్ఎం లతో నెలకి రెండుసార్లు ఎంఈఓ మీటింగ్ ఉంటుంది. కానీ ఆఫీసు ఇరుకుగా మారటంతో ఈ మీటింగ్‌లు, ఉపాధ్యాయుల సమస్యలు ఏవైనా సంతకాల ప ని అయినా ఇంచార్జ్ ఎంఈఓ రావినూతల హెచ్ఎం ఇం దిరాజ్యోతి స్కూల్‌కే ఈ ఉపాధ్యాయులు వెళ్ళవలసి వ స్తుంది. ఈ ఎంఆర్సీ భవనానికి మండల ఎంఆర్సీ గ్రాంటు నుండి ఈ మధ్య కాలంలో కిటికీలు, గ్రీల్స్ పెయింటింగ్‌లు వేయించారు. కాని జిల్లా విద్యాశాఖ నుండి ఈ భవనానికి మరమ్మత్తులు నిమిత్తం ఎఫ్ఏఓ లక్ష రూపాయలు కేటాయించారు. అది గడిచి 5,6 నెలలు గడుస్తున్నా ఆ డబ్బులు ఏ పనులకు వాడాలో చెప్పనపోవడంతో ఆ డబ్బులు బ్యాంకులోనే మూలిగే పరిస్థితి కి వచ్చింది. ఈ భవనానికి సరైన నీటి సౌకర్యం కూడా లేదు. ఇన్నిరోజులు భవనం వాడకం లేకపోవడం, బాత్రూం, మరుగుదొడ్డి బయట నిర్మించడంతో అవి పూర్తిగా ధ్వంసం అయిపోయాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారులు ఇది గమనించి ఎంఆర్సీ భవనానికి పూర్వ వైబవం తీసుకవచ్చి తమ సమస్యను తీర్చవలసిందిగా మండల ఉపాధ్యాయులు కోరుతున్నారు.

సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడదాం

- ఉగాది వరకు ప్రతి గ్రామానికి మంచినీరు
- సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల



అశ్వాపురం జనవరి 6 మనం న్యూస్ : మిషన్ భగీరథ పనులను మరింత వేగవంతం చేయాలని,ఈనెలాఖరులోగా ట్రైల్‌రన్‌కు సిద్ధం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిషన్ భగీరథ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి,సియంవో ప్రత్యేకాధికారి స్మితాసబర్వాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కుమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న మిషన్ భగీరథ ఇన్‌టేక్‌వెల్, మిట గూడెం వద్ద సంప్‌ల నిర్మాణాలను పరిశీ లించారు.ఈ సందర్భంగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పనులు మందకోడిగా సాగు తుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పైపులైను పనుల సందర్భంగా కల్వర్టుల విషయంపై అధికారులను తీవ్రంగా మందలించారు. ఇకముందు ఇదే పరిస్థితి కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరి ంచారు.ప్రణాలికా బద్దంగా పనులు పూర్తిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ప్రత్యేక అధికారి స్మితసబర్వాల్,మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీహనుమంతు,భద్రాచలం సబ్ కలెక్టర్ పమేలా సత్పథి,ఖమ్మం జేసి వినయ్ కృష్ణారెడ్డి,మిషన్ భగీరథ ఇఎన్‌సి ,సురేందర్ రెడ్డి,మండల నాయకులు కందుల కృష్ణార్జున్,జాలె రామకృష్ణారెడ్డి,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గోన్నారు. అశ్వాపురం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం దేశంలోనే ఒక అద్భుతంగా నిలుస్తుందని,గడువులోగా పనులు పూర్తిచేసి సిఎం కేసిఆర్ నమ్మకాన్ని నిలబెట్టాలని రోడ్డు,భవనాల శాఖ మంత్రి తుమ్మల అన్నారు.శనివారం మండలంలోని మిషన్ భగీరథ పనులను పరిశీలించిన అనంతరం మిట్టగూడెంలోని రథం గుట్టవద్ద అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉగాది నాటికి అన్ని గ్రామాలకు మంచినీరు అందేవిధంగా అధికారులు పనిచేయాలన్నారు. మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూసూరు,దుమ్ముగూడెం,పాలేరు,వైరా ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందన్నారు.4 ప్రాజెక్టుల పనులు పూర్తికావొచ్చాయని వీటిలో పాలేరు,వైరా ప్రాజెక్టులు ట్రైల్‌రన్ వున్నాయని,వచ్చే ఫిబ్రవరి నాటికి మిగాతావి కూడా ట్రైల్ రన్ చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.దీనిలో భాగంగానే పనులను పరిశీలించటం జరిగిందన్నారు. మిట్టగూడెం రథం గుట్ట,కనకగిరి హిల్స్ వద్ద కొన్ని అవంతారాల మూలంగా పనులు జాప్యమవుతున్నాయని అవి కూడా త్వరిత గతిన పూర్తిచేయాలన్నారు.అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి మిషన్ భగీరథ పనుల్లో అలసత్వం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి అన్నారు.పథకం తీరుతెన్నులపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి మాటాడారు.మిషన్ భగీరథ పథకం ముఖ్యమంత్రి కేసిఆర్ మానస పుత్రిక అని తెలంగాణ ఆడబిడ్డ నెత్తిమీద బిందె పెట్టుకుని మంచి నీటి కోసం రోడ్డెక్కొద్దన్న లక్ష్యంతో 42వేల కోట్లు ఖర్చుతో మిషన్ భగీరథ చేపట్టడం జరిగిందన్నారు.దేశంలోని ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా 2 సంవత్సరాల్లోనే ఇంత పెద్ద ప్రాజెక్టును పూర్తిచేయటం జరుగు తుంద న్నారు. ఈ నెల 10వ తేదీనాటికి ఉమ్మడి జిలాలోని పూసూరు సెగ్మెంట్‌లో 147 గ్రామాలకు మరియు పాలేరు సెగ్మెంట్‌లో 370 గ్రామాలకు 20వ తేదినాటికి బల్క్ వాటర్ సరఫరా చేస్తామన్నారు.వైరాలో 460 గ్రామాలకు ట్రైల్ రన్‌ను 25వ తేది దుమ్ముగూడెంలో 20 మండలాల్లోని 1480 గ్రామాలకు ఈనెల చివరినాటికి ట్రైల్‌రన్ చేయటానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ప్రత్యేక అధికారి స్మితసబర్వాల్,మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీహనుమంతు,భద్రాచలం సబ్ కలెక్టర్ పమేలా సత్పథి, ఖమ్మం జేసి వినయ్ కృషారెడ్డి,మిషన్ భగీరథ ఇఎన్‌సి సురేందర్ రెడ్డి, మండల నాయకులు కందుల కృష్ణార్జున్,జాలె రామకృష్ణారెడ్డి,లక్ష్మారెడ్డి పాల్గోన్నారు.

మిషన్ భగీరథతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఇంటింటికి నల్లా
- కోట్లాది రూపాయాలతో నీటి పథకాలు
- సమగ్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం
- కామేపల్లి జెడ్పీటిసి మేకల మల్లిబాబుయాదవ్



పనులను శ్రీకారం చుడుతున్న జడ్పీటీసీ మల్లిబాబుయాదవ్, ఎంపీపీ సరిరాంనాయక్





కామేపల్లి జనవరి 06,మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంతో తాగునీటి సమస్యకు శ్వాశత పరిష్కారమని కామేపల్లి జెడ్పీటిసి మేకల మల్లిబాబుయాదవ్,ఎంపిపి మాళోత్ సరిరాంనాయక్‌లు అన్నారు.శ నివారం మండలంలోని రుక్కితండా ,రాయి గూడెం ,బండిపాడు గ్రామాల్లో మిషన్ భగీర థ తాగునీటి రక్షిత ట్యాంకుల పథకాల నిర్మా ణ పనులకు వారు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి నల్లా,సమగ్రాభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కామేపల్లి మండలంలో 17గ్రామ పం చాయితీలలో 30రక్షిత మంచి నీటి పథకాలను ప్రభుత్వం నిర్మాణానికి రూ.3 ,42,91కోట్లతో మంజూరు చేసిందని వారు అన్నా రు. అభివృద్ధి,సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని .పారిశ్రామిక రంగంలో రాష్ట్రంలో ముందంజ ఉందని, తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇతర దేశాల ప్రతిని ధులు ముందుకు వస్తున్నారని అన్నారు. నిరంతర ప్రక్రియలో భాగంగా కోన్ని పథకా లను రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లా నెం.1 జిల్లాగా నిలిచేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరావు అహర్షశలు కృషి చేస్తు న్నారని అన్నారు. పేద ప్రజల ఆర్ధిక ఇబ్బం దులను దృష్టిలో పెట్టుకొ ని సంక్షేమ పథకాలను రూపొందించడంలో మనకు మనమే సాటి అన్నారు. అంగన్‌వాడీ విద్యా వాలం టీర్లు, ఆశా వర్కర్లు ,విఆర్ఎ లు,రెగార్డులు వంటి చిన్న,చిన్న ఉద్యోగులకు వేతనాలను పెంచి వారి ఆర్ధిక అభివృద్ధికి తోడ్ప డుతున్న రాష్ట్రంగా జిఎస్‌టి సర్వేలో వెల్లడైందన్నారు. రాబో యే కాలంలో రైతులకు సమాఖ్యలను ఏర్పాటు చేయడం జరు గుతుందన్నారు. ప్రతి పేదవానికి న్యాయం ఇది సిఎం కెసిఆర్ సంకల్పం అని ధీమా వ్యక్తం చేశారు.ప్రజల ఆకాంక్ష నేరవే ర్చేలా ప్రభుత్వ పాలన కోన సాగు తుంద ని,సంక్షేమాన్ని గత ప్రభుత్వాల కంటే 10రెట్లు పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని అన్నారు. ప్రతి పేదవానికి న్యాయం చేయాలనే సంక ల్పంతో సిఎం కెసిఆర్ ఉన్నారని అదే ఆలోచ నతో ప్రబుత్వ పాలన కోన సాగిస్తున్నారని ఇందులో భాగంగానే పలు సంక్షేమ పథకా లు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచే స్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం కెసిఆర్ నూటికి నూరుశాతం సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు.

ప్రజా సంక్షేమమే టిఆర్ ఎస్ ప్రభుత్వ ధేయ్యాము ని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్ని వేల కోట్ల రూపాయాలనైనా ఖర్చు చేసేందుకు ముఖ్య మంత్రి కెసిఆర్ సిద్దంగా ఉన్నారని తెలిపా రు.పార్టీలకు అతీతంగా అర్హు లైన వారందరికి సంక్షేమ పథకాలు అందిం చడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి సర్పంచ్ బానోత్ కస్తూరిభా యి,ఎంపిటిసి ధనియాకుల హనుమం తరా వు,ఆర్‌డ బ్యుఎస్ ఎఇఎస్.వెంకటే శ్వర్లు, సిబ్బంది అంజం రాజు,శ్రీని వాస్,కాంట్రాక్టర్ భాస్కర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షు లు బానోత్ నరసింహరావు,ఎంపిపి మాళోత్ సరిరాంనాయక్, నాయ కులు శీలం పుల్ల య్య, బండి ఉపేందర్,రాయల భాస్కర్ రావు, వార్డు మెబర్ దేవ్‌సింగ్,జిల్లా పార్టీ నేత ఎస్‌కె ఫత్తేఅ హ్మద్,మండల నేతలు కొనకంచి శంకర్,ఏపూరి పాపారా వు,ముత్తెబోయిన రాం మూర్తి,అజ్మీరా రాజునాయక్,తాటిపల్లి నరసిం హరావు,కోలా వెంకటేశ్వరా వు,రా యల ఉపేందర్ తదిత రులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా 'భగీరథ' పనులు పూర్తి

- రూ.24 వేల కోట్లతో 24 వేల ఆవాసాలకు తాగునీరు
- మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి
- మాదిరిపురంలో పనుల పరిశీలన



సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్ : మిషన్ భగీరథ మొదటి దశ పనులను జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను, ఏజెన్సీ బాధ్యులను ఆదేశించారు. పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం మాదిరిపురంలో జరుగుతున్న మిషన్ భగీరథ పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం వైస్ చైర్మన్ వి.ప్రశాంత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయపు ప్రత్యేక కార్యదర్శి స్మిత సబర్వాల్, రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ, శిశు అభివృద్ధి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి మాదిరిపురం డబ్ల్యూటిపి వద్ద ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం అతి కొద్ది కాలంలోనే రాష్ట్రంలో 24 వేల ఆవాసాలకు పరిశుద్ధమైన నదీ జలాలను ఇంటింటికి అందించే బృహత్తర మిషన్ భగీరథను 24 వేల కోట్లతో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారని అన్నారు. గత రెండేళ్లలో మొదటి దశ పనులు శరవేగంగా జరుగుతూ విజయవంతంగా పనులను పూర్తి చేసుకునే చివరి దశలో ఉన్నామని, మిగిలిన పనులన్నింటినీ విడతల వారీగా మొత్తం ఈ నెలాఖరులోపు ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలన్నారు. వరంగల్ సెగ్మెంట్ కింద మాదిరిపురంలో చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా మొత్తం 22 మండలాల్లోని 1706 ఆవాసాలకు పరిశుధ్యమైన నదీజలాలను అందించే పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఉన్న పంప్ హౌస్ పనులను ఈ నెల 18 లోగా పూర్తి చేయాలని అధికారుల, ఏజెన్సీ బాధ్యులను ఆయన ఆదేశించారు. మాదిరిపురం మిషన్ భగీరథ ద్వారా మంథని-భూపాలపల్లి సెగ్మెంటల్‌లోని 243, గోదావరి-మంగపేట లోని 326, పరకాల ఎల్ఎండిలోని 426, జనగాంలోని 692 ఆవాసాలకు తాగునీటిని అందంఇచేందుకు చేపట్టిన ఇంట్రావిలేజ్ పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. పంప్ హౌస్, వాటర్ సంప్, పంపులు, మోటార్ల బిగింపు పనుల్లో అలసత్వాన్ని సహించేది లేదని, జాప్యానికి కారకులైన అధికారులు కాని, ఏజెన్సీ బాధ్యులు కానీ ఎవరైనా సరే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రేపటి నుండి పనులను వేగవంతం చేసేందుకు అవసరమైతే అదనపు లేబర్‌ను పనుల్లో పెట్టి శరవేగంగా పనులను పూర్తి చేసేందుకు రోజువారీ షెడ్యూల్‌ను సమరిపంచాలని ఆయన ఆదేశించారు. పైప్ లైన్, పంప్‌హౌస్, ఎలక్ట్రో మెకానికల్, నిర్మాణాలకు సంబంధించిన పనుల్లో జాప్యం వహిస్తే అవసరమైతే ఏజెన్సీలను మార్చాలని ఇంజనీర్ ఇన్ చీఫ్‌ను ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయపు కార్యదర్శి స్మీతా సబర్వాల్ మాట్లాడుతూ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికా బద్ధంగా అధికారులు, ఏజెన్సీ బాధ్యులు సమన్వయంతో పని చేయాలన్నారు. అవసరమైన చోట అదనపు కార్మికులను విరమించుకుని రోజువారీ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం శరవేగంగా పనులను పూర్తి చేయాలన్నారు. ఏజెన్సీలు పనుల్లో జాప్యం వహించరాదని, జాప్యానికి ఎలాంటి సాకులూ చూపరానది అధికారులను తప్పుదోవ పట్టించొద్దని, ఇటువంటి చర్యలకు పాల్పడితే అవసరమైతే ఆయా ఏజెన్సీలను మార్చడానికి కూడా వెనుకాడబోమని ఆమె హెచ్చరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మాదిరిపురం మిషన్ భగీరథ ద్వారా పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలానికి పరిశుద్ధమైన నీటిని ఇంటికి నల్లాల ద్వారా మంచినీటి సౌకర్యంకలుగుతుందన్నారు. జిలాలలో మిషన్ భగీరథ పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉగాది నుండి ఇంటింటికి నల్లా ద్వారా నీటిని అందించేందుకు మొదటి దశ పనులన్నీ ముగింపు దశలో ఉన్నాయన్నారు. మిగిలిన పనులన్నీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు, ఏజెన్సీ బాధ్యులను మంత్రి ఆదేశించారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్, ఖమ్మం జెడ్పీ చైర్పర్సన్ గడిపల్లి కవిత, డోర్నకల్, వైరా ఎంఎల్ఏలు డిఎస్ రెడ్యానాయక్, బాణోత్ మదన్ లాల్, మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్‌ఛీఫ్ సురేందర్‌రెడ్డి, సిఇ నాగేశ్వర్, వరంగల్ సెగ్మెంట్ ఎస్ఇ కృష్ణయ్య, జెడ్పీ సిఇఓ మారుపాక నగేష్, ఖమ్మం ఆర్‌డిఓ పూర్ణచంద్ర, ఎన్‌సిసి ఏజెన్సీ ఏజిఎం గోపాలరాజు, మెగా, గజ, ఏజెన్సీల బాధ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బదిలీలతో సరేనా..!

- ఒకే కార్యాలయం నుంచి ముగ్గురుపై బదిలీ వేటు......!
- అవినీతి ఆరోపణలే కారణమా.....?



జూలూరుపాడు, జనవరి 06: మనం న్యూస్: జూలూరుపాడు మండల పరిషత్ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈవోఆర్డీగా బి.భారతిని మణుగూరుకు బదిలీ చేస్తూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హానుమంత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవోతో పాటు అదే కార్యాలయంలో పాపకొల్లు, కాకర్ల గ్రావు పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న ఎల్.శంకర్, షేక్ యాకుబ్ ఆలీలను సైతం ఆశ్వారావుపేట మండలానికి బదిలీ చేశారు.గత సంవత్సరాల నుండి ఎంపీడీవో పోస్టు ఖాళీగా ఉండటంతో ఈవోఆర్డీగా పనిచేస్తున్న బి.భారతికి ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ మధ్య కాలంలో జులూరుపాడు మండలంలోని పాపకొల్లు గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని పలువురు గ్రామస్థులు, యువత సమాచార హక్కు చట్టాన్ని అస్త్రంగా చేసుకొని జిల్లా పంచాయతీ అధికారులకు, కలెక్టర్‌కు పలు దఫాలు ఫిర్యాదు చేసిన మీదట అధికారులు విచారణ నిర్వహించారు. ఈ విచారణలో పాపకొల్లు పంచాయతీకి సంబంధించిన రూ.9.68 లక్షల నిధులు నిబంధనలకు విరుద్ధంగా ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు ఖర్చు చేసినట్లు తేలింది. దీంతో జిల్లా పంచాయతీ అధికారి ఆర్.ఆశాలత నిబంధనలకు విరుద్ధంగా నిధులను ఎందుకు ఖర్చు చేశారో తెలపాలని వారికి నవంబర్‌లో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీవో భారతి, పంచాయతీ కార్యదర్శులు శంకర్, యాకుబ్ ఆలీలను శుక్రవారం ఉన్నతాధికారులు బదిలీ వేటు వేశారు. ఈవిధంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి ఒకేసారి ముగ్గురు అధికారులపై బదిలీ వేటు పడటం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారులను బదిలీ వేటుతో సరిపుచ్చుతారనే.....?.అనుమానాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటివి జరిగినప్పుడు ప్రజల సొమ్మును రికవరీ చేసే చర్యలు ఉండాలని ప్రజలు అంటున్నారు. గతంలో ఇదే కార్యాలయంలో బేతాళపాడు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన రాధాకృష్ణను సస్పెండ్ చేశారు. ఈ పరిణామాల నేపధ్యంలో మండల పరిషత్ కార్యాలయంలో పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా జూలూరుపాడు మండల పరిషత్ కార్యాలయానికి రెగ్యూలర్ ఎంపీడీవోను నియమించాలని మండల ప్రజలు కోరుచున్నారు.

భద్రత విషయంలో రాజీపడం: సీఐ అబ్బాయ్య



గ్రామస్థులతో ముచ్చటిస్తున్న సీఐ

మనం బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం: అశ్వారా వు పేట మండ లంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన అనంతారం గ్రామాన్ని అశ్వారావు పేట సిఐ యం అబ్బాయ్య శనివారం సందర్శించారు. జిల్లా యస్పీ అంబర్ కిషోర్ ఝా,ఓయస్‌డి రవీం ధర్ ఆదేశాల మేరకు పాల్వంచ డియస్పీ శ్రీనివా సులు ఆధ్వర్యంలో అనంతారం గ్రామాన్ని సంద ర్శించి స్థానిక సర్పంచ్ కాంతమ్మ, యంపిపి కృష్ణల సమక్షంలో గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు లు ప్రజల మనుషులే అని నిరంతరం శాంతి భద్రతల కోసం శ్రమించే వారమన్నారు. గుడుంబా వలన ఎన్నో అనర్ధాలు జరుగుతున్నాయని ఎన్నో కుటుం బాలు వీధిన పడుతు న్నాయని తెలిపారు. గుడుంబా నివారణకు యువత నడుం బిగించా లని ఎవరైనా గుడుంబా అమ్మినా తయారు చేసినా వెంటనే సమాచా రం అందించాలని ఆయన కోరారు. దొంగతనాల నివారణలో ప్రజలు భాగస్వా ములు కావాలని సూచించారు. ప్రభుత్వం గిరిజనులకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని దాన్ని వినియోగించుకొని స్థిర పడాల న్నారు. యువత కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాదించాలని హితో క్తులు పలికారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతంలోని వారు జాగ్రత్తగా ఉండాలని అనుమానాస్పద వ్యక్తుల సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి చెప్పాలన్నారు. దళారులను మధ్య వర్తులను నమ్మవద్దని నిజం చెప్పి న్యాయం పొందండని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు రావచ్చన్నారు. మహిళల పట్ల సభ్యతగా ప్రవర్తిం చాలని, మహిళలను వేధించినా అసభ్యంగా ప్రవర్తించినా కఠినచర్యలు తీసుకుం టామ న్నారు. మీకు భద్రత కల్పించే విషయంలో రాజీపడమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి ప్రసాద్, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

జాబ్ పాయింట్

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

సిండికేట్ బ్యాంక్.. దేశవ్యాప్తంగా ఉన్న తన బ్రాంచ్‌ల్లో 500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపికైనవారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1 హోదాల్లో పీవోగా నియామకం కల్పిస్తారు.

- **పోస్టు - ఖాళీలు:** పీవో - 500 (అన్‌రిజర్వ్‌డ్ - 252, ఓబీసీ - 135, ఎస్సీ - 75, ఎస్టీ - 38)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** 2017 అక్టోబర్ 1 నాటికి 20 -28 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్ష రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆబ్జెక్టివ్ టెస్ట్, మరొకటి డిస్క్రిప్టివ్ టెస్ట్. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో భాగంగా రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్ అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఇస్తారు. తప్పుగా గుర్తించిన ప్రశ్నలకు నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. రెండు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి రెండు ప్రశ్నలు 50 మార్కులకు ఇస్తారు. దీన్ని అర్హత పరీక్షగా మాత్రమే పరిగణిస్తారు. దీనికి కేటాయించిన సమయం 30 నిమిషాలు. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైనవారిని మౌఖిక పరీక్ష, బృంద చర్చకు ఎంపిక చేస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **రెండు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ.100, మిగిలిన అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** **www.syndicatebank.in**



టీఎస్ ట్రాన్స్‌కోలో 1604 పోస్టులు

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ (టీఎస్ ట్రాన్స్‌కో) 1604 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్‌ఎం) - 1100, సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) -174, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) - 330 (ఎలక్ట్రికల్-250, సివిల్ - 49, టెలికాం - 31)
- **వేతన శ్రేణి:** జేఎల్‌ఎం - రూ.15,585-రూ.25,200; సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ - రూ.20,535-రూ.41,155; ఏఈ-రూ.41,155-రూ.63,600.
- **అర్హతలు: జేఎల్‌ఎం:** పదో తరగతి/తత్సమానంతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణత.
- **సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్):** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా/తత్సమానం
- **ఏఈ:** సంబంధిత విభాగాలను బట్టి ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/సివిల్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/ఏఎంఐఈ ఎగ్జామినేషన్‌లో సెక్షన్ 'ఎ', సెక్షన్ 'బి' ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయసు:** జేఎల్‌ఎంకు 18-35 ఏళ్లలోపు; సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఏఈ పోస్టులకు 18-44 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష ఆధారంగా ఉంటుంది. జేఎల్‌ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులకు 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఎ, బి ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు ఇస్తారు, ఇందులో జేఎల్‌ఎంకు ఐటీఐ, సబ్ ఇంజనీర్‌కు డిప్లొమా ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్ -బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ రెండు పోస్టులకూ ఉమ్మడిగా ఉంటుంది. ఇందులో 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఏఈ పోస్టులకు రాతపరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో నిర్వహిస్తారు. ఇందులోనూ రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో సంబంధిత విభాగం నుంచి 80 ప్రశ్నలు, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- **గమనిక:** జేఎల్‌ఎం పోస్టుల అభ్యర్థులకు పోల్/టవర్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 + ఎగ్జామినేషన్ ఫీజు - రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు ఎగ్జామినేషన్ ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **జేఎల్‌ఎం పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది:** జనవరి 20, 2018
- **సబ్ ఇంజనీర్ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది:** ఫిబ్రవరి 5, 2018
- **ఏఈ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** **tstransco.cgg.gov.in**

ఎయిమ్స్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)
- **వ్యవధి:** నవంబర్ 2020 వరకు
- **వేతనం:** నెలకు 28,000తోపాటు 24 శాతం హెచ్ఆర్ఏ
- **అర్హత:** ఎంఎస్సీ (లైఫ్ సైన్సెస్), నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పరిశోధన అనుభవం. మాలిక్యులర్ బయాలజీ, మైక్రోరరీ ఆర్ఎన్ఏ ప్రొఫైలింగ్ తదితర అంశాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** **www.aiims.edu**

సీఐఎస్ఎఫ్‌లో 118 పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) .. స్పోర్ట్స్ కోటాలో 118 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

1. **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్):** 31 పోస్టులు

- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ
- **వయోపరిమితి:** 20-25 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 170 సెం.మీ, ఛాతీ - 80-85, మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.

2. **హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ):** 87 పోస్టులు

- **అర్హత:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయోపరిమితి:** 23 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 167 సెం.మీ, ఛాతీ - 81-86, మహిళలు 153 సెం.మీ ఎత్తు ఉండాలి.
- **వైద్య ప్రమాణాలు:** రెండు పోస్టులకు అభ్యర్థులు ఎలాంటి దృష్టి దోషం లేకుండా ఉండాలి.

విభాగాలు - ఖాళీలు

1. **అథ్లెటిక్స్** (మెన్): 10 పోస్టులు
2. **అథ్లెటిక్స్** (ఉమెన్): 10 పోస్టులు
3. **బాక్సింగ్** (మెన్): 4 పోస్టులు
4. **బాక్సింగ్** (ఉమెన్): 5 పోస్టులు
5. **బాస్కెట్‌బాల్** (మెన్): 10 పోస్టులు
6. **ఫుట్‌బాల్** (మెన్): 10 పోస్టులు
7. **జిమ్నాస్టిక్స్** (మెన్): 3 పోస్టులు
8. **హాకీ** (మెన్): 6 పోస్టులు
9. **జూడో** (మెన్): 5 పోస్టులు
10. **జూడో** (ఉమెన్): 5 పోస్టులు
11. **షూటింగ్** (మెన్): 10 పోస్టులు
12. **షూటింగ్** (ఉమెన్): 6 పోస్టులు
13. **స్విమ్మింగ్** (మెన్): 8 పోస్టులు
14. **వాలీబాల్** (మెన్): 10 పోస్టులు
15. **రెజ్లింగ్** (మెన్): 6 పోస్టులు
16. **వెయిట్ లిఫ్టింగ్** (మెన్): 5 పోస్టులు
17. **వెయిట్‌లిఫ్టింగ్** (ఉమెన్): 5 పోస్టులు

- ఎంపిక: సంబంధిత క్రీడా ఈవెంట్‌లో ట్రైల్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, ఫైనల్ సెలెక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.100. ఎస్సీ, ఎస్టీలకు, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తి చేసిన దరఖాస్తులను, సర్టిఫికెట్లను నోటిఫికేషన్‌లో సూచించిన చిరునామాలకు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 25, 2018
- **వెబ్‌సైట్:** **http://www.davp.nic.in/**

యూపీఎస్సీలో వివిధ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలో అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు - ఖాళీలు:

1. **అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్:** 4 పోస్టులు
2. **అసిస్టెంట్ డైరెక్టర్:** 3 పోస్టులు
3. **డిప్యూటీ డైరెక్టర్:** 1 పోస్టు
4. **అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్):** 1 పోస్టు

- **వయోపరిమితి:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు 40 ఏళ్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు 35 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్‌కు 43 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు 55 ఏళ్లు మించరాదు.
- **అర్హతలు:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ మీడియంలో చదివుండాలి. హిందీ స్టెనోగ్రఫీలో ఏడాది డిప్లొమా చేసి ఉండాలి. డిప్యూటీ డైరెక్టర్ పోస్టుకు బీటెక్ లేదా బీఈ ఉత్తీర్ణత లేదా తత్సమానం. అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుకు బీఈ/బీటెక్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** రూ.25 ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/ఆన్‌లైన్ విధానం/నగదు చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/మహిళలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 11, 2018
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

ఎన్ఐటీ - పాట్నాలో టీచింగ్ పోస్టులు


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - పాట్నా.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అసిస్టెంట్ ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/ప్రొఫెసర్
- **మొత్తం ఖాళీలు:** 122
- **ఖాళీలున్న విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.

వేతన శ్రేణి:

- **అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్):** రూ.15,600- రూ.39,100, గ్రేడ్ పే- 6000
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** రూ.15,600-రూ.39,100, గ్రేడ్ పే- 8000
- **అసోసియేట్ ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-9500
- ప్రొఫెసర్: రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-10500
- ప్రొఫెసర్ (హెచ్ఏజీ): రూ.67,000 - రూ.79,000
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాల జత చేసి ద డైరెక్టర్, ఎన్ఐటీ పాట్నా, అశోక్ రాజపాత్, పాట్నా-800005కు స్పీడ్/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.600, ఎస్సీ, ఎస్టీలకు రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 22, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.nitp.ac.in

నిమ్‌హాన్స్‌లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్.. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** 4
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** నెలకు 60,000
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు 500
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును, సర్టిఫికెట్లను 'ది రిజిస్ట్రార్, ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్, పీబీనెంబర్ 2900, హోసూర్ రోడ్, బెంగళూరు-560029, ఇండియా' కు పంపాలి. ■ **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎస్‌బీఐలో 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్యూటీ మేనేజర్/మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- **అర్హత:** సీఏ/సీఐఎస్ఏ ఉత్తీర్ణత. ఏదైనా బ్యాంకులో కనీసం రెండేళ్ల పని అనుభవంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **రాత పరీక్ష తేదీ:** ఫిబ్రవరి 25, 2018
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** 600
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 28, 2017
- **వెబ్‌సైట్:** www.sbi.co.in

ఈసీజీసీలో 32 పీవో పోస్టులు

ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీజీసీ) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)**
- **మొత్తం పోస్టులు:** 32
- **విభాగాల వారీ ఖాళీలు:** అకౌంట్స్-5, లీగల్-5, కంపెనీ సెక్రటరీ 1, యాక్చుయరీ-2, ఐటీ-2, ఎకనామిక్స్-2, కామర్స్-3, జనరలిస్ట్- 12.
- **అర్హత:** బీఈ/బీటెక్/ఎంసీఏ/ఎంఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఏసీఎస్/ఎల్ఎల్‌బీ/ఎల్ఎల్ఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.
- **వేతన శ్రేణి:** రూ.32,795 - రూ.55335
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **ఆన్‌లైన్ పరీక్ష:** ఫిబ్రవరి 2018
- **వెబ్‌సైట్:** www.ecgc.in



ఎన్ఐటీ సూరత్‌లో టీచింగ్ పోస్టులు

సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - సూరత్.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు:** 19
- **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/అప్లైడ్ ఫిజిక్స్/అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమానిటీస్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి దానికి ఇతర సర్టిఫికెట్ల నకళ్లను జత చేసి 'ద రిజిస్ట్రార్, సర్దార్ వల్లభాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్-395007, గుజరాత్'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** http://www.svnit.ac.in/

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- మొత్తం పోస్టుల సంఖ్య: 125
- **అర్హత:** పీజీ, పీహెచ్‌డీపాటు నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ తీసుకుని ఇతర ధ్రువపత్రాలు జత చేసి 'రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-517502' కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 2, 2018
- **వెబ్‌సైట్:** https://www.svuniversity.edu.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్.. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గెస్ట్ ఫ్యాకల్టీ - 07


- **అర్హత:** ఎంబీఏ/పీహెచ్‌డీతోపాటు సంబంధిత రంగంలో పదేళ్ల అనుభవం ఉండాలి. ■ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** పూర్తి వివరాలతో కూడిన సీవీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డాక్టర్ సీఆర్ రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ పోస్ట్, హైదరాబాద్-500046'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **వెబ్‌సైట్:** https://www.uohyd.ac.in/

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- **విభాగాలు:** ఆంధ్ర భారతి (తెలుగు) - 3, కామర్స్ -2, ఎకనామిక్స్ -7, ఇంగ్లిష్ -కంపేరిటివ్ లిటరేచర్-4, హిస్టరీ-2, లా-2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్-2, మేనేజ్‌మెంట్-1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ -5, సోషియాలజీ -4, బయోకెమిస్ట్రీ - 2, బోటనీ- 3, కెమిస్ట్రీ-2, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ యూఎస్ఐసీ - 5, మ్యాథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ -4, ఫార్మసీ - 1, ఫిజిక్స్-1, పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 5, స్టాటిస్టిక్స్-3, జువాలజీ-3, సివిల్ ఇంజనీరింగ్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-1, మెకానికల్ ఇంజనీరింగ్-1
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతోపాటు పీహెచ్‌డీ నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు, హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'ద రిజిస్ట్రార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం-515003'కు పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 26, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.skuniversity.ac.in



రెజొనెన్స్ ఎస్.వి.యం. పాఠశాలలో వేదిక్ మాథ్స్ పాఠాలు



మాట్లాడుతున్న డాక్టర్ బి.సాయికిరణ్

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ ః ఖమ్మం పట్టణంలో ప్రముఖ విద్యాసంస్థ అయిన రెజొనెన్స్ ఎస్.వి.యం. పాఠశాలలో వేదిక్ మాథ్స్ పాఠాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత, 5 సార్లు ప్రపంచ రికార్డు గ్రహీత, 2 సార్లు నేషనల్ రికార్డు గ్రహీత అయినటువంటి డా।। బి. సాయికిరణ్ వచ్చారు. వేదిక్ మాథ్స్ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ వేదిక్ మాథ్స్‌ను ఉపయోగించి గణిత సమస్యలు ఎలా సాధించవచ్చో వివరించారు. అదేవిధంగా వేదిక్ మాథ్స్ ద్వారా గుణింతాలు, కూడికలు, తీసివేతలు, భాగహారాలు అతి తక్కువ సమయంలో ఎలా చేయాలో నేర్పించారు. వేదిక్ మాథ్స్ ద్వారా ఎలా మైండ్ పవర్‌ను పెంచుకోవచ్చో కూడా సవివరంగా విద్యార్థులకు చెప్పారు. దీనిలో భాగంగా పాఠశాల యాజమాన్యం అయినటువంటి ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, నీలిమా గార్లు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

పతంగుల పండుగలు:

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ ః ఖమ్మం పట్టణంలో స్థానిక రెజొనెన్స్ ఎస్.వి.యం. పాఠశాలలో పతంగుల పండుగ. పతంగుల పండుగ అంటే అబ్బాయిల పండుగ. ఈ రోజు విద్యార్థులు అందరూ కలిసి గాలిపటాలు ఎగురవేశారు. ఇది మన సంప్రదాయాలలో భాగమే గాలి పటాలను ఎగురవేయడం ద్వారా మానసిక ఆనందం మరియు ఉల్లాసం కలుగుతాయి. పిల్లలు వారి గాలిపటాలు ఎంత ఎత్తుకు ఎగిరితే వారు జీవితంలో అంత ఉన్నత స్థాయిలోకి ఎదుగుతారని భావిస్తారు. వారి యొక్క ఆశయాలు, విజయాలు కూడా ఆకాశమంత ఎత్తుకు ఎదగాలని భావిస్తారు.ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ డైరెక్టర్స్ ఆర్. వి. నా గేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, నీలిమా గార్లు, పాల్గొని విద్యార్థుల ఆశయాలు, తెలివితేటలు, పద్ధతులు, గౌరవం.... అన్నీ గాలిపటంలా అంత ఎత్తులో ఉండాలి అని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పంతగులు ఎగురవేస్తున్న విద్యార్థులు

రంగవల్లుల పోటి:

ఖమ్మం పట్టణంలో స్థానిక రెజొనెన్స్ ఎస్.వి.యం. పాఠశాలలో రంగవల్లుల పండుగ జరిగింది. రంగవల్లుల పండుగ అంటే తెలుగు అమ్మాయిల పండుగ. ఇది తెలుగువారి సాంప్రదాయ పండుగ కూడా. పిల్లలు అందరు మంచి సాంప్రదాయ దుస్తులు ధరించి, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా రంగవల్లులను తీర్చిదిద్దారు. ఇంటి ముందు నీళ్ళు చల్లి, చక్కగా ముగ్గులు వేసి, ఆ ముగ్గుల మధ్యలో ఆవు పేడతో గొబ్బెమ్మలు పెట్టి నవధాన్యాలు వేస్తారు. చిల్లర డబ్బులు, రేగి పండ్లతో వాటిని అలంకరిస్తారు. ఈ రంగవల్లులు ఎంత అందంగా ఉంటే వారి జీవితాలు అంత అందంగా ఉంటాయని వారి యొక్క అభిప్రాయం. ఇవి ఇంటికి అందాన్ని, ఐశ్వర్యాన్ని కలుగజేస్తాయి. లక్ష్మీదేవి వారి ఇంటికి చేరుతుందని మరియు సుఖసంతోషాలతో ఉంటారని భావిస్తారు. ఈ రంగవల్లులకి ఒక ప్రత్యేకత ఉందని, ఇవి పాటించడం ద్వారా మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచ నలుమూలలా వ్యాపింప చేయాలి. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, నీలిమా గార్లు, పాల్గొని రంగవల్లుల ఉపయోగాలు తెలియజేసారు. రంగవల్లులు వేసిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రోడ్డు భద్రత బిల్లును కేంద్రం విరమించుకోవాలి

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ ః కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న రోడ్డు భద్రత బిల్లును సిఐటియు, ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ యూనియన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ బిల్లు అమోదం జరిగితే ట్రాన్స్ పోర్టు వాహనాల పర్మిటిల్ , అలాగే ఇతర వాహనాల డాక్యుమెంట్‌లు కేంద్ర ప్రభుత్వం ఆదీనంలో అమలు అయ్యే విధంగా ఉన్నాయి. ఈ నెల 3వ తేదీ నుండి వాహనాల ట్రాన్స్‌పోర్టు వాటికి (ఎఫ్‌సీ) ఫిట్‌నేస్‌కు ఆర్టీఏ కార్యాలయం మే కాకా లేబర్ ఆఫీసుకు కూడా వెళ్ళవలసి వస్తుంది. కావున ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని ఖమ్మం ఆర్టీవో శంకర్ నాయక్‌కి శనివారం సిఐటియు, ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ యూనియన్ల నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ యూనియన్ల రాష్ట్ర సభ్యులు జిల్లా ఉపేందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణు, టూటౌన్ అధ్య, కార్యదర్శులు రాము, గురుమూర్తి, బాలాజీ, ఉపేందర్, కృష్ణ, నాగేశ్వరరావు, మహేష్, మధార్, ఖాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

22న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

- టి-మాస్ జిల్లా నాయకులు నున్నా

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ఃప్రజా సమస్యలపై వేలాది మందిలో జనవరి 22న కలెక్టర్ ముట్టడి కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిమాస్ జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు కోరారు. శనివారం రమణగుట్ట ప్రాంతంలో జరిగిన టిమాస్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... డబుల్ బెడ్ రూం ఇళ్ళ సమస్య, రేషన్ షాపులో 24 రకాల సరుకులు అందించాలని, 2లక్షల ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, డ్వాక్రా వారికి వడ్డీలేని రుణాలు అందించాలని, ఎస్సీ ,ఎస్టీలకు 3 ఎకరాల భూము ఇవ్వాలని తదితర డిమాండ్లతో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం జరుగుతుందని, దానిలో ప్రజలు అంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్‌కుమార్, వై.విక్రమ్, సుదర్శన్, గంటా భీమయ్య, చిరంజీవి, మంగ, బేబి,సుజాత, సీతారాములు, సత్యం, వెంకన్న, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

రుణాల పంపిణీ లో దళితులను మోసం చేస్తున్న ప్రభుత్వం

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ఃదళిత రుణాల గందరగోళం, లాటరీ పద్దతి అర్హులైన దళితులకు అందని రుణాలపై శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్ నందు తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి(టిఎస్‌డిహెచ్‌పిఎస్) జిల్లా సమితి ఆధ్వర్యంలో కొర్లపాటి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమ్మరి గోపాల్, మందా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... కేసిఆర్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు దళితుల పట్ల సవతి తల్లి ప్రేమ వలకబోస్తు దళితులను మోసం చేస్తున్నాడని, దళితులను ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన విషయం తెలిసిందే.తన మంత్రి వర్గంలో దళితుల మంత్రుల జాడే లేదు. దళితులకు ఇస్తానన్న మూడు ఎకరాల భూమి మాట ఊసులేదు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు వట్టి మాటలాయే, అదే విధంగా దళితులు అందరు రుణాలకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోండని, రుణాలు ఇస్తానని కేసిఆర్ ప్రభుత్వం కుటీల రాజకీయం చేస్తూ రుణాలకు అప్లై చేసుకున్నది వేల సంఖ్యల్లో అయితే ఇచ్చేది మాత్రం ఒకరికి ఇద్దరికి లాటరీ పద్దతి మంజూరు చేయటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దళితులను మోసం చేయకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని దళితులందరికి ఆంక్షలు లేకుండా రుణాలు మంజూరు చేయాలని లేకుంటే దళితులంత ఏకమై కేసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో దాసరి రాము, కొర్రపాటి హనుమంతు, కుమ్మరి గురుమూర్తి, నకరికంటి కృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుమ్మరి గోపాల్

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్‌యుఐ) ఆధ్వర్యంలో జనవరి 8వ తేదీ దేశ వ్యాప్తంగా 10లక్షల మంది విద్యార్థులతో ఎన్ఎస్‌యుఐ బ్లడ్ డోనర్స్ డే(రక్తదాన శిభిరం) నిర్వహించడం జరుగుతుందని ఎన్ఎస్‌యుఐ తెలంగాణ ఇంచార్జ్‌లు నగేష్ కరియప్ప అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... సామాజిక సేవే ప్రధమ లక్ష్యంగా నిరుపేద కుటుంబ ప్రజల ప్రాణాలు కాపాడుట లక్ష్యంగా, విద్యార్థి దశ నుండి సేవాభావం అలవర్చాలని ఎన్ఎస్‌యుఐ దేశంలో ప్రతి రాష్ట్రంలో జనవరి 8వ తేదీన విద్యార్థుల రక్తదానం శిబిరం తెలుసుకొని వారి వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరుగుతుందని, దీనిని ప్రతి యొక్క నిరుపేద రోగులు ఉపయోగించకోవచ్చన్నారు. కావున తెలంగాణ ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని తెలియజేశారు. అలాగే ఎన్ఎస్‌యుఐ సభ్యత్వ సేకరణ రాష్ట్రం వ్యాప్తంగా జరుగుతుందని,కావున విద్యార్థిని, విద్యార్థులు ఎన్ఎస్‌యుఐ సభ్యత్వాన్ని సేకరించి విద్యవ్యవస్థ బలపర్చుటకు విద్యార్థుల సమస్యలపై పోరాడుటకు సిద్ధం కావాలని కోరుతూ జిల్లాలో సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిఎస్ ఎన్ఎస్‌యుఐ ఇంచార్జ్‌లు నగేష్

కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం



ఖమ్మం, జనవరి06, మనం న్యూస్ఃస్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో టౌన్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష పదవుల నియామకం జరిగింది. టౌన్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులుగా సంపటం నర్సింహరావు, ప్రధాన కార్యదర్శిగా సోమగాని యల్లారావుగౌడ్‌లను , టౌన్ ఓబీసీ సెల్ చైర్మన్ గా నరాల నరేష్ మోహన్‌ను నియమించారు. ఈ నియామక పత్రాలను డీసీసీ అధ్యక్షులు అయితం సత్యం చే తుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబు తాజుద్దీన్, ఇసాక్, వేముల శ్రీను, వడ్డెబోయిన నర్సింహారావు, కొత్త సీతరాములు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ, మిత్ర పక్షాల గెలుపు తథ్యం

భద్రాచలం, జనవరి 6,మనం న్యూస్: భద్రాచలం 7వ ఎంపిటిసి సెగ్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, సిపిఐ, వైఎస్ఆర్ కాంగ్రెస్, వివిధ ప్రజాసంఘాలు, కుల సంఘాలు మద్దతులో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాటి సావిత్రి గెలుపు ఖాయమని టిడిపి నాయకులు కొమరం ఫణీశ్వరి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొడాలి శ్రీనివాసన్, మండల అధ్యక్షులు ఎస్కె ఆలీపాష అన్నారు. శనివారం స్థానిక ఇండస్ట్రీయల్ ఏరియాలో ఏర్పాటు చేసిన టిడిపి మిత్ర పక్షాల అభ్యర్థి ఎన్నికల కార్యలయం ప్రారంభించి మిత్రపక్షాలైన నాయ కులను, కార్యకరతలను ఉద్దేశించి మాట్లాడుతూ భద్రాచలం పట్టణం అభివృద్ధి చెందింది అని అంటే అది కేవలం టిడిపి ప్రభుత్వ హాయాంలోనే అని, ప్రస్తుతం ఉప ఎన్నిక జరుగుతున్న కాలనీలలో ప్రతి సంవత్సరం వచ్చే గోదావరి వరద ముంపుకు గురై అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనేవారిని ప్రజల ఇబ్బందులను గుర్తించిన అనాటి తెలుగుదేశం ప్రభుత్వం గోదావరి నది ముంపునకు గురి కాకుండా భద్రాచలం మొత్తం కరకట్ట నిర్మించిందని తద్వారా ము ంపునకు గురయ్యే ప్రాంతాలు ఈ రోజునకు వరదలు వచ్చిన ముం పునకు గురి కాకుండా ఈ ప్రాం తాలు ఇబ్బ ందులు లేని పరిస్థి తుల్లో కాలనీ వాసులు ఉన్నార ంటే ఆ ఘనత టిడిపిదే నని అన్నారు. కార్యలయం ప్రారం బోత్సవం అనంతరం తెలుగుదే శం, కాంగ్రె స్, సిపిఐ, వైఎస్ఆర్ కాంగ్రెస్,


పార్టీ కార్యలయం ప్రారంభ ప్రచారం చేస్తున్న నాయకులు

వివిధ ప్ర జాసంఘా లు, కుల సంఘాలు, నాయకు లు,కార్యకరతలు బారీ గాకొత్త కాలనీలో ప్రచారం నిర్వహించాలి టిడిపి అభ్యర్థి తాటి సావిత్రి నాయ కులు ప్రతి ఇంటికి వెళ్ళి తాగునీటి సమస్యను రో డ్లు,డ్రైన్లు అనేక ఇతర సమస్యలపై తెలుగుదేశం పా ర్టీ ప్రజాప్రతినిధులు పని చేస్తున్న తీరును వివరించి టిడిపి అభ్యర్థిని గెలిపించమని ప్రచారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్య క్షులు మల్లా ప్రతాప్, కార్యదర్శి కూనారపు రాము, జిల్లా టిడిపి నాయకులు కుంచాలరాజారం, కంభ ంపాటి సురేష్, జెడ్పిటిసి రవికుమార్, ఎంపిపి శాంతమ్మ, కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి రంగారా వు, సరెళ్ళ నరేష్, తాండ్ర నర్సింహరావు, వసం తా ల రాజేశ్వరి, సిపిఐ సురేష్ నాయుడు, కె రాజు, వై ఎస్ ఆర్ జిల్లా అద్యక్షులు కొల్లు వెంకట్ రెడ్డి,జిల్లా మహిళా అద్యక్షురాలు దామర్ల రేవతి, చారి, టిడిపి తెలుగు యువత ఎస్కె మస్తాన్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో దళిత నిరుద్యోగుల ఆత్మఘోష

- **పట్టించుకోని ప్రభుత్వాలు, నాయకులు**

భద్రాచలం, జనవరి 6, మనం న్యూస్: స్థానిక భగవాన్‌దాస్ కాలనీలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెట్టి జశ్వంత్ పాల్గొని మాట్లాడుతూఏజెన్సీలో చదువుకున్న దళిత విద్యార్థులు ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నారని, ఉద్యోగాలు లేక అవకాశాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నా వారి భాధలు వర్ణనాతీతమన్నారు. తాతలు తండ్రులు కాలం నుండి ఇక్కడే పుట్టి పెరిగి జీవిస్తున్న వారు చదువుకున్న చదువులకు విలువ లేకుండా పోతుందని, వారికి చివరికి చప్రాసి ఉద్యోగం కూడ రాని దుస్థితుల్లోచదువుకున్న దళిత నిరుద్యో గులున్నారని, ఉద్యోగాలు రాక మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. ఇదే కొనసాగితే ఏజెన్సీలో నేటి తరాల వారు చదువుకుని కూడ నిష్ప్రయో జకులుగా మారతారని, ఇప్పటికైనా పాలక వర్గాలు


మాట్లాడుతున్న జశ్వంత్

ప్రజా ప్రతినిధులు స్పందించి ఏజెన్సీలో దళిత నిరుద్యోగులకు ఒక మార్గం చూపాలన్నారు. లేని పక్షంలో దళిత సంఘాలు, ప్రజాస్వామ్య వాదులను ఏకం చేసి దళిత నిరుద్యోగులకు,విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై త్వరలో భవిష్యత్ కార్యచరణ చేపడతామని తెలియజేశారు. అంతే కాకుండా స్థానికంగా ఉన్నటువంటి బిఇడి కళాశాలలో దళితులకు కూడ సీట్లు కేటా యంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు దళిత జనులను ఉద్ధరించటానికి అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పటమే కాని చివరికి ఏమి చేయలేని పరిస్థితులలో ప్రభుత్వాలు ఉన్నా యన్నారు.దళిత ప్రజలు కేవలం ఓటు బ్యాంక్‌గానే పనికి వస్తారని ఆయన విమర్శి ంచారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయక కోట్లరూపాయలలో బకాయిలు ఉంచి విద్యార్థు లను మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. ఇదే అదనుగా ప్రైవేట్ కళాశాలల యామాన్యాలు విద్యార్థుల నుండి అదిక ఫీజులను వసూలు చేస్తు వారిని మానసికంగా వేదనకు గురి చేస్తున్నా రన్నారు. వీటన్నింటికి ప్రభుత్వమే భాద్యత వహించి దళిత విద్యార్థుల, నిరుద్యోగుల సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు చందా సునీల్, గోలి సురేష్, లక్కమల్ల పెద్దబాబు, వినోద్, రంజిత్, రావుల నర్సింహారావు,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ను విమర్శించే అర్హత బాలసానికి లేదు


సమావేశంలో మాట్లాడుతున్న నల్లపు దుర్గాప్రసాద్


సమావేశంలో మాట్లాడుతున్న లంకా శ్రీనివాసరావు

దుమ్ముగూడెం, జనవరి 6, మనం న్యూస్: మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక పార్టీ కార్యలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నల్లపు దుర్గాప్రసాద్ హజరై మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి పధములోకి తీసుకు వెళ్ళిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, కాంగ్రెస్ పార్టీ పిసిసి ఉపాధ్యక్షుడు,కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ విమర్శించే అర్హత ఎంఎల్సి బాలసానికి లేదని, భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన విషయం టిఆర్ఎస్ నాయకులకు, ఎంఎల్సి బాలసానికి కనిపించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.వీరికి అభివృద్ధి కనిపించకపోయిన డివిజన్ ప్రజలకు అభివృద్ధి కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పాలెం వాగు ప్రాజెక్ట్, వెంకటాపురం గోదావరి నదిపై వంతెన నిర్మాణం, భద్రాచలం గోదావరి నదిపై 2వ వంతెన నిర్మాణం బలరాం నాయక్ కృషి వలనేనని టిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. డివిజన్‌లో సిసి రోడ్లు, హస్టల్ భవనాలు, అనేక వంతెనలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగాయని ఆయనన్నారు. అస్సలు టిఆర్ఎస్ పార్టీ మయాంలో ఏమి అభివృద్ధి జరిగిందో చూపించాలన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు మానుకోకపోతే పార్టీ కార్యకర్తలు, నాయకులు తగు విధంగా బుద్ధి చెప్తారని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు లంకా శ్రీనివాసరావు, మాజీ మండల అద్యక్షులు బైరెడ్డి సీతారామారావు, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు తోటమల్ల సంగీతరావు, వెంకటేశ్వరరావు, వెంకట్ రమణారెడ్డి, వెంకటేష్, జలకం, జయ తదితరులు పాల్గొన్నారు.

సారా విక్రేతలపై బైండోవర్ కేసు నమోదు


తహసీల్థార్ ఎదుత బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ సీఐ

టేకులపల్లి, జనవరి 6, మనంన్యూస్ః నాటు సార విక్రేతల కేసులో ఇద్దరు వ్యక్తులను శనివారం తహసీల్థార్ అంజం రాజు బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రాజేశ్వరరావు తెలిపారు. రాజుతండాకు చెందిన బానోతు రవి, బోమ్మనపల్లి కి చెందిన గుగులోతు లక్ష్మిని బైండోవర్ చేశామని అన్నారు. వీరిపై 110 సీఆర్‌పీసీ ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రాజేందర్, సిబ్బంది పాల్గోన్నారు.

12 నుంచి క్రికెట్ టోర్నమెంట్

టేకులపల్లి, జనవరి6, మనంన్యూస్ః సంక్రాంతి పండుగను పురస్కరించుకోని టేకులపల్లి మండల రేగులతండా యుత్ ఆధ్వర్యంలో ఈ నెల 12,13,14,15,16 తేదిలలో మండలంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తునట్లు నిర్వహకులు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో టోర్నమెంట్ జరుగుతుందని అన్నారు. ఎంట్రీ ఫిజు వెయ్యి రూపాయలు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 16వెలు, ద్వితీయ బహుయతి రూ.10వెలు, అందజేయడం జరుగుతుందని అన్నారు. 12న ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రారంభోత్సవం రోజున జట్టు సభ్యుల పాల్గోని టిషర్టు, బ్యాట్‌ను పోందాలని. లేని యెడల రద్దు చేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు 970124583, 9908000707 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని కోరారు.

టేకులపల్లిలో రోడ్డు వెడల్పు ఆపాలి


మాట్లాడుతున్న జిల్లా కమిటి సభ్యుడు రేపాకుల శ్రీనివాస్

- **ప్రజల్లోకి టి మాస్**
- **సమస్యలు తెలుసుకుంటున్న నేతలు**

టేకులపల్లి, జనవరి6, మనంన్యూస్ః మండలంలోని టేకులపల్లి తె లంగాణ ప్రజా సంఘాల ఐక్య వేదిక (టి మాస్) ఆధ్వర్యంలో శనివారం ఇనుపమోరితండలో సమస్యలు తెలుసుకోవడం కోసం సర్వే నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా టి మాస్ ఫోరం జిల్లా కమిటి సభ్యులు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హమిలను నెర వే ర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. జాతీయ రహదారి పేరుతో రోడ్లు వెడల్పు చేయడం కోసం సర్వే చేశారని, దీంతో ఇండ్లు నిర్మంచిన పెదలు, సాగుభూములు, ఇండ్ల స్థలాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డు వెడల్పు తగ్గించాలని, అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం చయాలని చూస్తే స హించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పేదలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి మాస్ మండల నాయకులు కడుదుల వీరన్న, కిషోర్, వెంకన్న, పుల్లయ్య, రమేష్, పాల్గోన్నారు.

గ్రామాభివృద్దే ధ్యేయం

శామీర్‌పేట సర్పంచ్ బత్తుల కిషోర్‌యాదవ్



శామీర్‌పేటలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

శామీర్‌పేట, జనవరి 06, మనంన్యూస్ : గ్రామాభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామని శామీర్‌పేట గ్రామ సర్పంచ్ బత్తుల కిషోర్‌యాదవ్ అన్నారు. శనివారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషోర్‌యాదవ్ మాట్లాడుతూ... బస్టాప్ వద్దగల ప్రభుత్వ స్థలంలో రిజిస్ట్రాఫీసు నూతన భవనాన్ని నిర్మించాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు మిషన్ భగీరథ నల్లాలను అందించాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, ఎంపిటిసి రేణుకామహేందర్ యాదవ్, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ



శామీర్‌పేట, జనవరి 06, మనంన్యూస్ : ఎక్కడైనా గృహవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను వాణిజ్య, వ్యాపార సముదాయాలలో వాడితే కఠిన క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని జిల్లా పౌరసరఫరా అధికారి సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం మండలంలోని తుర్కపల్లి, శామీర్‌పేట గ్రామాలో పలు స్వీట్ దుకాణాలు, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్‌లలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గృహవసరాలకు ఉపయోగించే గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. అక్రమంగా గ్యాస్ రీఫిలింగ్ చేసిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యం అమ్మినా, కొనుగోలు చేసినా ఫిర్యాదు చేయాలని తెలిపారు. రెండు గ్రామాలలో నిర్వహించిన దాడులలో అక్రమంగా వాడుతున్న 22 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు



తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కలెక్టర్ పౌరసరఫరాల వద్ద కేసు నమోదు చేశామని వివరించారు. ఎవరైనా అక్రమంగా గ్యాస్ వాడినా, రేషన్ బియ్యం విక్రయించినా 8008301518, 8008301522, 733077444 ఫోన్ నెంబర్లకు వాట్సాప్ మేసేజ్ చేసి సమాచారం ఇచ్చిన వెంటనే అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఓ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెసపల్లో చాంపియన్‌షిప్‌కు తెలంగాణ క్రీడాకారులు

అభినందించిన శాట్స్ చైర్మన్

జనవరి 18న నేపాల్‌లో ప్రారంభం

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: ఫస్ట్ సౌత్ ఆసియన్ సీనియర్, జూనియర్ పెసపల్లో చాంపియన్‌షిప్-2018కు ఎంపికైన తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అభినందించారు. నేపాల్ పెసపల్లో ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఫస్ట్ సౌత్ ఆసియన్ సీనియర్ అండ్ జూనియర్ పెసపల్లో చాంపియన్‌షిప్‌కు భారతదేశం నుండి 4 (సీనియర్ బాయ్స్, సీనియర్ గర్ల్స్, జూనియర్ బాయ్స్, అండర్-20) విభాగాలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావడం జరిగింది. ఈ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల (జనవరి) 18 నుండి 20 వరకు నేపాల్‌లోని ఖాట్మండు నగరంలో జరగబోయే ఫస్ట్ సౌత్ ఆసియన్ సీనియర్ అండ్ జూనియర్ పెసపల్లో చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు. ఈ చాంపియన్‌షిప్‌లో 05 దేశాల (చైనా, ఇండియా, పాకిస్తాన్, భూటాన్, నేపాల్) నుండి దాదాపు 750 క్రీడాకారులు మరియు 50 మంది ఆఫిషియల్ అధికారులు పాల్గొంటారు.

ఈ మెగా టోర్నీకు ఎంపికైన తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను శనివారం వెంకటేశ్వర్ రెడ్డి శాట్స్ చైర్మన్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ చాంపియన్‌షిప్‌లలో పెసపల్లో క్రీడాకారులు పాల్గొని, ఉత్తమ ఫలితాలు సాధించి, భారతదేశానికి మరియు తెలంగాణ రాష్ట్రానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

డీపీఎస్ నాచారంలో కబడ్డీ పోటీలు షురూ

హైదరాబాద్: నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్) నాచారంలో శనివారం కబడ్డీ పోటీలు ప్రారంభమాయ్యాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రో కబడ్డీ స్టార్ ఆటగాడు ప్రదీప్ నార్వల్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఈ పోటీలను ఆరంభించారు. తెలంగాణ శాట్స్ చైర్మన్ అల్లీపురం





వెంకటేశ్వర్ రెడ్డి, డీపీఎస్ చైర్మన్ కొమరయ్య, డైరెక్టర్ పల్లవి, తదితరులు కూడా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి దాదాపు 700 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

ఎంఏ, ఎంఎల్ఎం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్: కొన్ని సంవత్సరాల వృత్తి నైపుణ్యాల అనుభవాన్ని కలిగిన పట్ట భద్రులను అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం తన రెండుసంవత్సరాల పూర్తి కాల వ్యవధి కలిగిన (ఎంఏ. విద్య, ఎంఏ. సామాజిక అభివృద్ధి, ఎంఏ పౌర విధానాలు (ప్రభుత్వ పాలన) మరియు ఒక సంవత్సరం పూర్తి కాల వ్యవధి కలిగిన (ఎల్ఎల్ఎం, సామాజిక అభివృద్ధి మరియు న్యాయశాస్త్రం) కోర్సు లకై దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. విశ్వవిద్యాలయం యొక్క విలక్షణమైన మరియు ప్రత్యేకమైన అభ్యసనానుభావాల ద్వారా మీరు ఎంచుకొన్న కోర్స్ పాఠ్యప్రణాళిక సమగ్ర అవగాననాను ఏర్పరుస్తుంది. పలు మా ర్లు నిర్వహించే పర్యటనలు, క్షేత్ర స్థాయిలో పరిశోధనలు, శిక్షణా అవకాశాలను కల్పించడం, స్వతంత్రంగా ప్రాజెక్టు పనులను ప్రోత్సహించడం లాంటి ప్రయోగాలతో సమ్మిళితం చేసిన అభ్యసనానుభావాలను ప్రతివారం అందిస్తారు. అవసరమైన వారికి పూర్తిగా లేదా పాక్షికంగా ఉపకార వేతనాలను అందించి ఆర్ధిక సహాయాన్ని కూడా అందిస్తుంది.

ఘనంగా ముగిసిన గాడియం స్కూల్ వార్షిక క్రీడోత్సవాలు

హైదరాబాద్: గాడియం స్కూల్ 3వ వర్షిక క్రీడోత్సవాలను ఘనంగా ముగించింది. గాడియం స్కూల్ గచ్చిబౌలిలోని జీహెచ్ఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో మూడవ వార్షికోత్సవాలు (స్పోర్ట్స్) వేడుకలను అద్భుతంగా, ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించింది. సుమారు 4000 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమీషనర్ జనార్దెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ చైర్మన్ నిత్యానంద్ రెడ్డి, కోశాధికారి సుధాకర్ రెడ్డి, స్కూల్ డైరెక్టర్ కీర్తి రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ హేమ సూరపనేని, తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అతిథులకు ఆహ్వానం పలికారు. అనంతరం జరిగిన క్రీడాల్లో విద్యార్థులు అట్టహాసంగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



ఎన్‌టిఆర్ 22వ వర్ధంతిని జయ ప్రదం చేయండి

వైరా జనవరి 06 మనం న్యూస్ : స్వర్గీయ ఎన్‌టి రామారావు 22వ వర్దంతిని జయప్రదం చేయాలని తెలుగు యువత, తెలుగు దేశం పట్టణ కమిటి ఆద్వర్యంలో ఖమ్మం, భద్రాది కోత్తగూడెం రెండు జిల్లా నృత్య పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షులు చెరుకూరి చలపతిరావు, తెలుగు యువత రాయల నారాయణ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 18తేదిన సాయంత్రం 5గంటలకు వైరా గాంధీ చౌక్‌లో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈసక్తిగల ఈ క్రింది నంబర్లుకు 9032625272, 9346670745లకు సంప్రదించాని కోరారు మొదటి బహుమతి రూ5116, ద్వితీయ బహుమతి రూ 4116, తృతీయ రూ 3116 వీటితో పాటు కన్సోలేషన్ బహుమతులు కలవని వారు తెలిపారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న జెడ్పిటీసీ బో(రా ఉమాదేవి

వైరా, జనవరి 06, మనం న్యూస్ : వైరా ఇందిరనగర్(శాంతినగర్) లో యంపి పోంగులేటి శ్రీనివాసరెడ్డి నిధులతో శనివారం యంపిపి బొంతు సమత, జెడ్పిటీసీ సభ్యురాలు బో(రా ఉమాదేవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యంపి 3లక్షల నిధులలతో నిర్మించటం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు,వార్డు మెంబర్ మోదుగు లక్ష్మయ్య, తేలప్రోలు నరసింహరావు, మిట్టపల్లి నాగి, చింతనిప్పు సుధాకర్, కరిసే తిరమలరావు, కోమ్ము నాగేశ్వరరావు, కరిసే రమేష్,మచ్చా రామారావు,రేచర్ల సత్యం, అయిలూరి మోహన్ రెడ్డి, పోలా శ్రీను,దార్న శేఖర్, షేక్ ఖాదర్, పణితి సైదులు, షేక్ రహీం, పర్సా రవి తదితరులు పాలొన్నారు.

కేసిఆర్ కిట్‌ను పంపిణీ చేసిన డాక్టర్ : సుధీర్‌నాయక్



కేసిఆర్ కిట్టు అందజేస్తున్న డాక్టర్ సుదీర్‌నాయక్

పినపాక జనవరి 06, మనం న్యూస్ : కరకగూడెం మండలంలోని కుర్నవల్లి గ్రామానికి చెందన కోట ప్రవళిక శనివారం పినపాక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కేసిఆర్ కిట్టును అందిచారు. ఉదయం పురిటి నొప్పుటతో కోట ప్రవళిక ఆసుపత్రికి రాగా పరీక్షించిన వైద్య సిబ్బంది సాదారణ ప్రసవం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదర్, హెయిఓ వెంకటస్వామి, హెఎలు వెంకట్, ప్రవీన్, ఎయన్‌మ్స్ సరస్వతి, ఆశ తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు నిర్మాణం చేసిన సర్పంచ్ వాలీ

వైరా, జనవరి 06, మనం న్యూస్ : వైరా 17 వార్డు రాజశేఖ ర్‌నగర్‌లో వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ నిధులతో చేతిపంపు నిర్మాణాన్ని సోమవరం (వైరా) సర్పంచ్ బాణోత్ వాలీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ నిత్య శ్రమిస్తున్నారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి తన్నీరు జ్యోతి, తన్నీరు నాగేశ్వ రరావు, మాదినేని ప్రసాద్,బాణోత్ కృష్ణ, మిట్టపల్లి సత్యంబాబు, ముది గౌండ పుల్లయ్య, లింగారావు, వెంకట్ గౌడ్ ,రాము, అప్పారావు, తరపతిరావు, పోట్లపల్లి నాగేశ్వరరావు, తన్నీరు కిశోర్, సూర్యదేవర శ్రీదర్ ,విలాసాగర్ ,కాంపెల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

కోణిదెన సత్యం 19 వర్ధంతి సభలో బొంతు రాంబాబు



జండాను అవిష్కరిస్తున్నా నల్లమోతు వెంకటనారాయణ

వైరా జనవరి 06 మనం రూరల్ న్యూస్ : రైతాంగాన్ని గిట్టుబాటు ధరల కోసం ప్రజా సమస్యల పరిష్కరం కోసం సాయుధ రైతాంగ పోరాట స్పూర్తితో ఉద్యమాలని నిర్మించే అవసరం ఉందని సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.శనివారం వైరా మండల గొల్లెన్‌పహడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొణిదెల సత్యనారాయణ 19 వర్ధంతి సభ కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో అయన మాట్లాడుతూ ఈ ప్రాంత తోలితర కమ్యూనిస్టులు కోణదెన సోదరులని అన్నారు. కోణిదెన సీతారామయ్య దళ కమెండర్‌గా రజాకారులపై పోరాటం చేసిన యోదుడని అన్నారు. తోలుత కోణిదెన సత్యనారాయణ స్థూపం వద్ద పార్టీ జండాను నల్లమోతు వెంకటనారాయణ అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులతో పాటు ఆ గ్రామా శాఖాకార్యదర్శి అమరనేని వెంకటేశ్వరరావు, కొణిదెన దర్మారావు, రాజేంద్రప్రసాద్, రాజాబాబు, వెంపటి సత్యం పాలొ న్నారు.

– చిత్తారి ఎల్లయ్యకు నివాళి

వెరా మండల అష్ణగుర్తి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీని యర్ నాయ ుకులు చిత్తారి ఎల్లయ్య (80) అనారోగ్యంతో శనివారం మృతి చెందగా సిపిఐ (ఎం) జిల్లా కమిటి సభ్యులు బొంతు రాంబాబు, మండ ల సీనియ ర్ నాయకులు కొణిదెన కోటేశ్వరరావు మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు బోడేపూడి వీరభద్రం, మడిపల్లి రాంబాబు, చిత్తారు నాగరాజు, మృతదేహంపై ఎర్రజండాను కప్పి నివాళి అర్పించారు.



పార్టీజెండాకప్పి నివాళ్లు అర్పిస్తున్న బొంతురాంబాబు

నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలి

తల్లాడ జనవరి 06 మనం న్యూస్:తల్లాడలోని స్థానిక సి.పి.ఐ.యంయఎల్ న్యూడెమోక్రసీ ఆఫీసులో శనివారం ఏ.ఐ.కె.ఎంఎస్ సమావేశం నిర్వహిం చటం జరిగిం ది. ఈ సమావేశంలో ఏ.ఐ.కె.ఎంఎస్ డివిజన్ కార్యదర్శిపాశం అప్పారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తం గా ఈ సంవత్సరం రైతాంగం ప్రత్తిపంట వైపు మొగ్గుచూపారు. మన రాష్ట్రంలోనే సుమారు 47.72 లక్షల ఎకరాలలో ఖరీఫ్ లో ప్రత్తిని సాగుచేయటంజరిగిం ది. వీరంతా ఈ సంవత్సరం అధిక దిగుబడి సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో పంటకు గులాబీరంగు పురుగు వచ్చి రైతుల ఆశలు అడియాశలయ్యాయి. కనుక రైతాం గానికి తగిననష్టపరిహారం చెల్లిం చి వారిని ఆదుకోవాలని ఈ విషయమై తల్లాడ తహాశీల్దారు మెమోరండం ఇవ్వడం జరిగిం ది. అలాగే ఖమ్మం మార్కెట్‌లో రైతులపట్ల కొనసాగుతున్న దోపిడీలకు వ్యతిరేకంగాఆం దోళనలు చేసినపుడు మార్కెట్‌లో రైతు సంఘాల, వ్యాపారవర్గాల ప్రతినిధులతో అధికారులు జే.సి సమక్షంలో జరిపిన చర్చల ఫలితంగా రైతుల డిమాం డ్లన్నిటిని అం గీకరచటం జరిగిం దన్నారు.కాని ఇవి అమలు జరగటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రైతులు చేపట్టిన డిమాం డ్లను అమలు జరిగేలా చూడాలనీ, లేకుం టే తాము ఆం దోళనలు జరపవలసి వస్తుం దని వారుప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ నెల 11న జరిగే జిల్లా కేం ద్రాలలో ప్రదర్శన, ధర్నాలలో రైతాం గం అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.కె లాల్‌మియా, బాబు, దేవా, రాఘవులు, వీర భద్రం, పుల్లయ్య, రత్న తదితరులు పాల్గొన్నారు.

69వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై పాఠశాలల ఉపాధ్యాయులతో సమీక్షా



మాట్లాడుతున్న డిజిఎం పర్సనల్ బిఆర్ దిక్షితులు

కొత్తగూడెం,జనవరి 06,మనం న్యూస్:కార్పోరేట్ ఏరియా ఆద్వర్యంలో కొత్త గూడెం ప్రకాశం స్టేడి యంలో జనవరి 26వ తేదీన అత్యంత ఘనంగా నిర్వహి ంచే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజి ంగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ పాల్గొంటారు.ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిధికి కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు చేసే కవాతు వందనం,మార్చ్‌ఫస్ట్,సాంస్కతిక కార్యక్రమాలు మొదలైన కార్యక్రమాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ బిఆర్ దిక్షీతులు,పర్సనల్ మేనేజర్ ఎస్ రమేష్,వెల్ఫేర్ ఆఫీసర్ బేతిరాజు,ఆఫీస్ సూపరిడెంట్ ఎస్ లక్ష్మీనారాయణ,పిఎ కె వరప్రసాద రావు,పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

తెలంగాణ మాదిగ జేఏసి వైరా నియోజవర్గ ఇంచార్జ్‌గా మధు ఎంపిక

వైరా, జనవరి 06, మనం న్యూస్ : తెలంగాణ మాదిగ జేఏసి వైరా నియోజవర్గ ఇంచార్జ్‌గా పాపగంటి మధుని ఎన్నుకున్నట్లు ఆ సంఘ జిల్లా జిల్లా ప్రధానా కార్యదర్శి వేల్పుల మురళి తెలియజేశారు. మండల పరిధిలో గొల్లపూడి గ్రామంలో తెలంగాణ మాదిగ జేఏసి ముఖ్య కార్యకర్తల శనివారం సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వేల్పుల మురళీ మాట్లాడుతూ ఎస్‌సి కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఎస్‌సి వర్గీకరణపై నిర్లక్షపు వైఖరీకి నిరసనగా సోమవరం నాడు తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఒక్కరోజు రిలే నిరహరదీక్షలు నిర్వహించాలని అదేశించినట్లు అయన తెలియజేశారని ఈ సమావేశంలో వైరా పట్టణ అధ్యక్షులు పూర్ణకంటి సైదుబాబు, మండలాధ్యక్షులు కన్నెగంటి రవి, ఆదూరి బాబు, మామిడాల నవీన్, రాయల నరేష్, వరికూటి వెంకయ్య, బెంజీ, కిశోర్, నాగరాజు పాల్గొన్నారు.

ఎస్.ఫ్.ఐ. ఫాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

పినపాక జనవరి 06, మనం న్యూస్ : మండలంలోని ఏడూళ్ళబయ్యారం సేయిట్‌మేరి పాఠశాల నందు ఎస్.ఫ్.ఐ ఫాకెట్ క్యాలెండర్‌ను శనివారం రోజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా ఏడూళ్ళ బయ్యారం ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, ఎస్.ఫ్.ఐ జిల్లా అధ్యక్షులు మడకం సతీష్, యూ.టి.ఫ్ మండల అధ్యక్షులు క్రిష్ణమూర్తి, గిరిజన సంఘం నాయకులు తోలెం చినమల్లయ్య హజరైయ్యారు. ఈ సందర్బంగా సేయిట్‌మేరి ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మీ యొక్క పాఠశాలలకు మంచి పేరు తీసుకురావలని, భవిష్యత్‌లో ఉన్నత సికరాలకు ఎదగాలని, అలాగే తోటి విద్యార్థులతో క్రమ శిక్షణలో మెలగాలని సమాజ సేవలలో ముందుండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఫ్.ఐ మండల కార్యదర్శి మునిగెల శివప్రశాంత్, సహాయ కార్యదర్శి కొప్పుల లక్ష్మణ్, మణుగూరు మండల కార్యదర్శి వంకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు

సీఎం మాట నిలిపేవిధంగా
అందరూ కష్టపడాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మిషన్‌భగీరథ పనులను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల

అశ్వాపురం జనవరి 6 మనం న్యూస్: మిషన్ భగీరథ పనులను మరింత వేగవంతం చేయాలని, ఈనెలాఖరులోగా ట్రైల్‌రన్‌కు సిద్ధం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,మిషన్ భగీరథ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, సియంవో ప్రత్యేకాధికారి స్మితాసబర్వాల్ అన్నారు.శనివారం మండల పరిధిలోని కుమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న మిషన్ భగీరథ ఇన్‌టేక్‌వెల్,మిట్టగూడెం వద్ద సంప్‌ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు మందకోడిగా సాగుతుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పైపులైను పనుల సందర్భంగా కల్వర్టుల విషయంపై అధికారులను తీవ్రంగా మందలించారు.ఇకముందు ఇదే పరిస్థితి కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రణాలికా బద్దంగా పనులుపూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ప్రత్యేక అధికారి స్మితసబర్వాల్,మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, భద్రాచలం సబ్ కలెక్టర్ పమేలా సత్పథి,ఖమ్మం జేసి వినయ్‌కృష్ణారెడ్డి, మిషన్ భగీరథఇఎన్‌సి , సురేందర్ రెడ్డి, మండల నాయకులు కందుల కృష్ణార్జున్, జాలె రామకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అన్ని రంగాల అభివృద్ధి

- ఠాగూర్ గ్లోబల్ హైస్కూల్ నూతన భవన ప్రారంభ సభలో మల్లు భట్టి విక్రమార్క



మాట్లాడుతున్న భట్టి విక్రమార్క, భట్టి విక్రమార్కను సన్మానిస్తున్న దృశ్యం

మధిర, జనవరి 6, మనం న్యూస్ : విద్యతోనే సమాజంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని మధిర శాసన సభ్యులు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య నగర్‌లో ఠాగూర్ గ్లోబల్ హైస్కూల్ నూతన భవనాలు ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధి విద్యతోనే సాధ్యమౌతుందని, విద్య అనేది విజ్ఞానాన్ని పెంచడమే కాకుండా స్వయం ఉపాధిని కల్పిస్తుందన్నారు. అన్ని రంగాల్లో కాన్న విద్యారంగంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నాయన్నారు. దేశంలో విద్యను అభివృద్ధి చేస్తే అన్ని రంగాల్లోనూ ముందుకు దూసుకుపోవచ్చునన్నారు. ఆధునిక కాలంలో విద్య అభివృద్ధికి అనేక రకాల మార్గాలు ఉన్నాయని వాటిని వినియోగించడంలో విద్యా వ్యవస్థలు, విద్యార్థులు ముందుండాలని సూచించారు. ఎలాంటి సౌకర్యాలు లేని నాటి రోజుల్లో డాక్టర్ బిఆర్. అంబేద్కర్, జ్యోతిరావు పూలె లాంటి వారు దేశంలో విద్యను అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేస్తారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఒక శావేత్త కావాలన్నా, ఒక వైద్యుడు కావాలన్నా విద్యార్థి దశ నుండే విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరుచుకొని చదువుకుంటే ఆ లక్ష్యాలను అధికమించి దేశానికి, కుటుంబానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు.

గెలుపుకు అలవాటు పడిన విద్యార్థి ఇక ఎన్నడూ వెనక్కి చూడలేడని దేనైన్నా అధిగమించి ఉన్నతస్థానంలో నిలుస్తాడన్నారు. మధిర నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఎవరైనా ముందుకు వస్తే వారికి అన్ని రకాలుగా సహాయసహకారాలను అందిస్తామని తెలిపారు. ఈ సందర్భగా స్కూల్ యాజమాన్య మల్లు భట్టి విక్రమార్కను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిశోర్, మిరియాల రమణగుప్త, ప్రవేటు పాఠశాలల అసోసియేషన్ మధిర నియోజకవర్గ అధ్యక్షులు వెదురు వెంకటరెడ్డి, ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ నాయకులు సూరపనేని శేషుకుమార్, బి. రామచందర్, ఠాగూర్ గోబల్ స్కూల్ డైరెక్టర్ యన్నం సుంకురెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, కరస్పాండెంట్ యన్నం మధుసూదన్‌రెడ్డి, పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యజమానులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్
చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి జనవరి 06 మనం న్యూస్;సత్తుపల్లి పట్టణ పరిదిలోని సాత సెంటర్‌లోని తెలుగుదేశం క్యాంపు కార్యాలయంలో శనివారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లి,వేంసూరు మండలాలకు చెందిన సుమారు 5 మందికి లక్షన్నర విలువైన సియం రిలిఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసారు ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పలు చికిత్సల నిమిత్తం వైద్య ఖర్చుల కోసం సియం రిలిఫ్ ఫండ్ కోసం వారు ధరఖాస్తు చేసుకున్న వారికి అందిన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో పెనుబల్లి మండల అద్యక్షడు భూపాల్‌రెడ్డి,గోర్ల సంజీవ్‌రెడ్డి,మిర్యాల ప్రసాద్,సత్తుపల్లి మండల అద్యక్షుడు దోడ్డా శంకర్‌రావు,పట్టణ అద్యక్షుడు కూసంపూడి మహేష్,టిడిపి పట్టణ ఉపాద్యక్షుడు చాంధ్‌పాషా తదితరులు పాల్గోన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందచేత



చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే

మణుగూరు, జనవరి 06, మనం న్యూస్ : మణుగూరు మండల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ రోగాల ద్వారా చికిత్స చేయించుకొని స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్య మంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకున్న భూర్గం పాడు మండలంలోని గాంధినగర్ గ్రామానికి చెందిన సలోమికి 21 వేల రూపాయల సీయం ఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో మండంల అధ్యక్షులు ముత్యంబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొబ్బల వెంకటప్పయ్య, తిరుమలేష్, మేడా నాగేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

అదనపు సివిల్ జడ్జీ కోర్టు ప్రారంభం

- కేసుల పరిష్కారంతో ప్రజల్లో నమ్మకం కలగాలి
- ఖమ్మం జిల్లా జడ్జి లక్ష్మణ్



నూతన కోర్టును ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి లక్ష్మణ్

కారేపల్లి: ఇల్లందులో అదనంగా ఏర్పాటు చేసిన మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును శనివారం జిల్లా ప్రధాన న్యాయముర్తి ఎం.లక్ష్మన్ ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న కోర్టుకు అదనంగా ఈకోర్టును సింగరేణి రెస్క్యూ రెలో ఏర్పాటు చేయటం జరిగింది. ఇల్లందు కోర్టు పరిధి కారేపల్లి, ఇల్లందు, టేకులపల్లి, గుండాల మండలాలకు విస్తరించి ఉంది. నూతన కోర్టు ప్రారంభం సంధర్భంగా ఇల్లంధు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా న్యాయమూర్తి లక్ష్మణ్ మాట్లాడుతూ కక్షిదారుల ఇబ్బందులు తొలగించటంతో పాటు కేసులు త్వరితగతిన పరిష్కారంతో న్యాస్థానాలపై ప్రజల్లో నమ్మకం కల్గుతుందన్నారు. ఇల్లందు కోర్టు పరిధిలో ఉన్న 3వేల పెండింగ్ కేసులలో 1500 కేసులు నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టుకు బదలాయింపు జరపటం జరుగుతుందన్నారు. ఇల్లందు కోర్టు భవనానికి 100 ఏండ్ల చరిత్ర ఉందని,దీనికి నూతన భవన నిర్మాణంకు ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సీనియర్ సివిల్ జడ్జీ వెంకటరమణ, ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, ఎపీపీవో నర్సయ్య, ఇల్లందు డీఎస్‌పీ ప్రకాశరావు, సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జీఎం లక్ష్మీనారాయణ, రాష్ట్ర బార్ కౌన్సిలింగ్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, న్యాయవాదులు మల్లికార్జున్‌రావు, చెన్నకేశవరావు, బాలకృష్ణ, సత్యనారాయణ, సుధాకర్, రవికుమార్, ఇందిర, అరుణ, ఇల్లందు, కారేపల్లి, టేకులపల్లి, గుండాల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.